విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

గురువారం 12 జూన్ 2025   8 పేజీలు

నేటి నుంచి బడులు ప్రారంభం

- సమస్యలతో స్వాగతం పలుకుతున్న ప్రభుత్వ పాఠశాలలు
- విద్యా కానుక కిట్లు పంపిణీకి సిద్ధం
- తల్లుల ఖాతాలో తల్లికి వందనం

రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలో ఈ నెల 12వ తేదీ నుండి బడిగంటలు మోగనున్నాయి. ఇప్పటివరకు మూలన పడేసిన పుస్తకాలు బ్యాగులను విద్యార్థులు బుధవారమే సిద్ధం చేసుకుంటున్నారు. సెలవుల్లో సేద తీరిన విద్యార్థులకు పాఠశాలలు స్వాగతం పలుకుతున్నాయి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని యాజమాన్యాల కింద ఉన్న పాఠశాలలు గురువారం నుంచి తెరుచుకోనున్నాయి.

విశాలాంధ్ర-అవనిగడ్డ/కూచిపూడి: నూతన విద్యా విధానంలో భాగంగా ప్రాథమిక పాఠశాలకు కావలసిన విద్య కానుక కిట్లు పంపిణికి మండల కేంద్రమునకు చేరుకున్నాయి మండలంలో మొత్తం 27 పాఠశాలలు ఉండగా 1113 బాలురులు 777 మంది బాలికలు ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 1890 మంది విద్యను అభ్యసించనున్నారు గత ప్రభుత్వ కంటే కూటమి ప్రభుత్వం వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించి పాఠశాలలో ప్రారంభానికి ముందే సిద్ధం చేసి కొన్ని వసతిగృహాలలో సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేసింది నూతన విద్యా సంవత్సరంలో మధ్యాహ్న భోజనం పథకం కింద విద్యార్థులకు సన్న బియ్యం ఏర్పాట్లలో భాగంగా ఇప్పటికే 25 కేజీల బియ్యపు సంచులను కూడా సిద్ధం చేసి పాఠశాలలకు వసతి గృహాలకు చేర్చింది ఆటపాటలతో -మిగతా 2 లో ...

సీపీఐ రాష్ట్ర మహాసభలు
జయప్రదం చేయండి

జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర, తెనాలి : ప్రకాశం జిల్లా ఒంగోలులో ఆగస్టు 20-25వ తేదీల్లో 28వ రాష్ట్ర మహాసభలు జరుగనున్నాయని, పార్టీ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ కోరారు. గాంధీనగర్‌లోని సీపీఐ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో జంగాల అజయ్‌కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో ఎన్‌డిఎ కూటమి ఏర్పడిన దగ్గర నుండి పేదవాడు కడుపు నిండా రెండు పూటలా అన్నం తినడానికి కష్టతరంగా మారిందన్నారు. పెట్రోల్, గ్యాస్, నిత్యవసర సరుకులు రోజురోజుకీ అందని ద్రాక్షాలా మారిందని ఎద్దేవ చేశారు. 100 రోజుల్లో నిత్యవసర సరుకుల ధరలు తగ్గిస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికి -మిగతా 2 లో ...

అక్టోబర్ 15 వరకు ఇసుక తవ్వకాలు నిషేధం

కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : నైరుతి రుతుపవనాల కాలంలో నదుల నుంచి ఇసుక తవ్వకాలను జాతీయ హరిత ట్రిబ్యునల్ నిషేధించిందని, ఆ ఉత్తర్వుల ప్రకారం ఈ నెల 1వ తేదీ నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు జిల్లాలోని అన్ని నదుల్లో ఎక్కడా ఇసుక అక్రమ తవ్వకాలు గానీ, అక్రమ ఇసుక రవాణా గాని జరుగకుండా ఉత్తర్వులు ఖచ్చితంగా అమలు చేయాలని, అలాగే అన్ని నదుల వద్ద రాత్రిపూట గట్టి నిఘా ఉంచి పోలీసులు గస్తీ జరగాలని కలెక్టర్ డీకె. బాలాజీ ఆదేశించారు. నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో బుదవారం ఉదయం కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ కలసి జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక స్టాక్ యార్డుల వద్ద ఉన్న సీసీ కెమెరాలు సరిగా పని చేస్తుందీ లేనిదీ తనిఖీ చేయాలని, నదులకు చేరుకునే రహదారి మార్గంలో కందకాలను తవ్వించి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని, నదుల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి -మిగతా 2 లో ...

'రబీ' బకాయిలు వెంటనే చెల్లించాలి

జమలయ్య

విశాలాంధ్ర-విజయవాడ: రబీలో కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సంఘం ఆధ్వర్యంలో ఆయనతో పాటు కౌలురైతుల సంఘం నాయకులు పెయ్యల వెంకటేశ్వరరావు, నాగరాజు, పి మురళి,శ్రీనివాసరావు, నిమ్మగడ్డ వాసు తదితరులు విజయవాడలోని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మనజీర్ జిలాని సమూన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి రైతులకు చెల్లించాల్సిన కోట్లాది రూపాయలు బకాయిలు ఉండగా ఏరువాక సాగమని ఎలా చెప్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతులకు డబ్బులు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం కోట్లాది రూపాయల బకాయిలు పెట్టి ఖరీఫ్ కు సన్నద్ధం కావాలని పిలుపు నివ్వటం శోచనీయమన్నారు. ఖరీఫ్ ప్రారంభమవుతున్నా ఇంతవరకు రైతులు కౌలు రైతులకు బకాయిలు చెల్లించక పోవడం బాధాకరమన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని మూలపాడు, ఇలప్రోలు, -మిగతా 2 లో ...

రైతుల పరిస్థితి దుర్భరం

విశాలాంధ్ర-నూజెండ్ల : మండలంలోని తిపురాపురం గ్రామంలో బుధవారం అన్నదాతలతో కలిసి ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు పల్నాడు జిల్లా రైతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూ ముందుగా రైతన్నలకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ మన రాష్ట్రంలో మన పల్నాడు జిల్లాలో రైతుల పరిస్థితి చాలా విచారకరమైన పరిస్థితిలో ఉందని, 2024. 2025లో పండించిన పంటలను ఇంతవరకు రైతుల అమ్ముకోలేకపోతే 2025, 2026లో పండించే పంటల పరిస్థితి ఏంటి మన రాష్ట్రానికి ఈ ఏడాది ముందుగా రుతుపవనాలు వచ్చిన సంగతి అందరికీ తెలిసిందే. వాస్తవంగా అయితే రైతులు తమ పంటలు అన్ని ఇప్పటికే అమ్ముకొని ఉంటే రైతులు సంతోషంగా వ్యవసాయ పనులు మొదలు పెట్టుకోవడానికి ఉత్సాహంగా ఉండేది. ఇప్పటికీ పొగాకు బేళ్లు, ఇళ్లల్లో కందుల బస్తాలు ఇళ్లల్లో ఉండటం వలన రైతులు ఆందోళన -మిగతా 2 లో ...

ఆధునిక పద్ధతితో వ్యవసాయం లాభసాటి

ఏరువాకను ప్రారంభించిన కలెక్టర్ జి లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: రైతులు ఎప్పటికప్పుడు అందివచ్చిన ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకున్ని వ్యవసాయాన్ని లాభాసాటిగా మలుచుకోవచ్చని కలెక్టర్ జి లక్ష్మీశ పేర్కొన్నారు. బుధవారం " ఏరువాక పౌర్ణమి" పండుగను జిల్లా కలెక్టరు ఆధ్వర్యములో ఇబ్రహీంపట్నం మండలము జూపూడి గ్రామములో అన్నదాతల మధ్య ఎంతో ఉత్సాహంగా, ఘనముగా, సాంప్రదాయబద్ధంగా జరపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టరు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ సౌభాగ్యానికి, ఆరోగ్య భాగ్యానికి పునాదిరాళ్ళు ఆరుగాలం శ్రమించే రైతన్నలు. అలాంటి రైతు కష్టమే మన కడుపులు -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

నేటి నుంచి బడులు ప్రారంభం

అలసిపోయిన విద్యార్థులు బుధవారం గత 50 రోజులుగా మూలన పడేసిన స్కూలు బ్యాగులను పాఠశాలకు వెళ్లేందుకు సిద్ధం చేసుకుంటున్నారు.

విద్యార్థుల కొరతతో స్వాగతం

మొవ్వ మండలంలోని మండల పరిషత్ యాజమాన్యంలోని ఎలిమెంటరీ పాఠశాలలను విద్యార్థుల కొరత పట్టిపీడిస్తోంది. ఆయా పాఠశాలలకు పటిష్ఠవంతమైన భవనాలు, భౌతిక, మౌలిక వనరులున్నా 2025-26 విద్యాసంవత్సరం పిల్లల కొరత తో స్వాగతం పలుకుతోంది. మండలంలో 8 జెడ్పీ హైస్కూల్స్, ఒక ఎయిడెడ్ హైస్కూల్, 46 ఎంపీ ఎలిమెంటరీపాఠశాలలు, మూడు యూపీపాఠశాలలు తలుపులు గురువారం తెరుచుకోనున్నాయి. వీటిల్లో గత విద్యాసంవత్సరం నిడుమోలు లాకు ఎలిమెంటరీ పాఠశాలలో ఇద్దరు, అవురుపూడి ఏ.ఏ.లో ఇద్దరు, చినముత్తేవి (రెగ్యులర్)లో నలుగురు, నిడుమోలు శివారువీరాయిలంక ఎలిమెంటరీ పాఠశాలలో ఐదుగురు, మొవ్వ (పి.హెచ్.డబ్ల్యు) పాఠశాలలో నలుగురు, పెదముత్తేవి రెగ్యులర్ లో 9 మంది, కాజలోని ఎం.ఎం.పల్లె పాఠశాలలో 9 మంది, పెద్దరాయుడుతోటలో 8 మంది విద్యార్థులు ఉన్నారు. ఈఏడాది ఈ పాఠశాలల్లో ఎంతమంది విద్యార్థులు చేరుతారోనని విద్యాశాఖ అధికారులు వేచి చూస్తున్నారు.

సీపీఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

ఎటువంటి చర్యలు తీసుకోలేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇదిలా కొనసాగితే దేశంలో కులాలకు, మతాలకు మధ్య రెచ్చగొట్టే విధంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని తెలిపారు. ఇప్పటికైనా ఎన్‌డిఏ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడకపోతే వామపక్ష పార్టీలు ప్రజలందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ తెనాలి నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు, సీనియర్‌నాయకులు బొల్లిముంత కృష్ణ, పరుచూరి వెంకటేశ్వరరావు, మద్దినేని కిరణ్‌బాబు, కొల్లిపర మండల కార్యదర్శి తుంగా బాలస్వామి, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు గుండు శివ, శేఖర్, అఖిల్, పవన్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

'రబీ' బకాయిలు వెంటనే చెల్లించాలి

జి. కొండూరు మండలంలోని కవులూరు, విజయవాడ రూరల్ మండలంలోని పైడూరుపాడు, రాయనిపాడు, కొత్తూరుతాడేపల్లి, సున్నతదితర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు చేసి సుమారు రెండు నెలలు కావస్తున్నా ఇంతవరకు బకాయిలు చెల్లించకపోవడం వల్ల రైతాంగం పలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ధాన్యం బకాయిలు విడుదల చేసి రైతుల ఖాతాలో జమచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మే 10 తర్వాత కొనుగోలు చేసిన రబీ ధాన్యానికి సంబంధించిన నగదును రైతుల ఖాతాలో జమ చేయలేదని, రేపు మాపు అని చెబుతూ కాలయాపన చేస్తున్నారని, తక్షణమే ధాన్యం బకాయిల డబ్బులను విడుదల చేసి రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. మూలపాడు సొసైటీ పరిధిలో 30 మంది రైతులకు రూ.75 లక్షలు, పైడూరుపాడు ఒక్క గ్రామంలోని 25 మంది రైతులకు రూ.50లక్షలు, సున్న గ్రామంలో రూ.20 లక్షల పైగా ధాన్యం బకాయిలు ఉన్నాయని బకాయిలను గ్రామాల వారిగా వివరించారు.గత సంవత్సరం అతివృష్టి, అనా వృష్టి వల్ల నష్టపోయిన రైతాంగం రబీలో ఆరుగాలం శ్రమించి పంటలు పండించారని, ధాన్యం కొనుగోలు ప్రారంభంలో తొందరగా డబ్బులు జమ చేశారని, ఆ తర్వాత క్రమక్రమంగా ధాన్యం బకాయిలు చెల్లించడంలో జాప్యం చేస్తున్నారని దీనివల్ల ఖరీఫ్ లో ఎలా సన్నద్ధం కావాలో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన చెందుతున్నారని మేనేజింగ్ డైరెక్టర్ కు వారు నివేదించారు.వీరంతా కౌలురైతులని అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పంటలు పండించారని,ధాన్యం బకాయిలు రాకపోవటంతో వడ్డీ భారం పెరుగుతున్నదన్నారు.అనంతరం మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ తొందరలోనే బకాయిలకు సంబంధించిన అంశాలను పరిశీలించి నగదును రైతుల ఖాతాలో జమ జేస్తామని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ కోటయ్య, చింతల చిన్ని, బాదినేని రమేష్, ఆళ్ళ శ్రీనివాస్,ఆళ్ళ నరసింహారావు, చింతల వెంకటపయ్య, చింతల రాజు కె.వెంకటేష్, ఆళ్ళ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 15 వరకు ఇసుక తవ్వకాలు నిషేధం

పాయింట్ లాగ్ పుస్తకం ఉంచి తనిఖీ చేసే పోలీసు, తహసీల్దారు విడిగా సంతకంచేయాలని, దాని ప్రతిని జిల్లా కమిటీకి అందచేయాలన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారి, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి తరచు తనిఖీలు చేపట్టాలని అన్ని వేళల నిరంతరం పనిచేసేలా షిఫ్ట్ డ్యూటీలు షిఫ్ట్ల పద్దతిలో సిబ్బందికి విధులు కేటాయించాలని, గ్రామాల్లో ప్రజలందరికి తెలిసే విధంగా దండోరా వేయించాలని, గ్రామసభల తీర్మానాలను సంతకాలతో జిల్లాకమిటీకి అందచేయాలన్నారు. గ్రామ సభలు నిర్వహించిన ఫోటోలను ఆర్డీఓ సంబందిత ఆర్డీఓ కు అందజేయాలన్నారు. జిల్లాలోని 7 స్టాక్ పాయింట్లు స్టాక్ యార్డ్ల్లో ప్రస్తుతం 7.50 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, ఇసుక నిల్వల వివరాలను విధిగా బోర్డుపై తప్పని సరిగా ప్రదర్శించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ సత్యన్నారాయణ, గనుల శాఖ డిడి శ్రీనివాస కుమార్, భూగర్భ జల శాఖ డిడి విజయవర్ధన్‌రావు, వాణిజ్య శాఖ సహాయ కమిషనర్ వెంకటేశ్వర రావు, నీటి పారుదల శాఖ ఈఈ రవికిరణ్, గనుల శాఖ ఏజి కొండారెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ ఈఈ నటరాజు, అధికారులు పాల్గొన్నారు.

రైతుల పరిస్థితి దుర్భరం

చెందుతున్నారు. ఇప్పటివరకు అమ్ముకోలేకపోయాము. 2026లోనైనా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందా ? లేకపోతే మళ్లీ వ్యాపారస్తుల చేతులు రైతుల ప్రాణాలు కొట్టుమిట్లా డాల్సిందేనా. అన్ని పంటలను గిట్టుబాటు ధరకు ప్రభుత్వమే ఆర్బికె కేంద్రాల ద్వారా కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాలని రాము డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అప్పరాజ్ పవన్ కుమార్. అంజిరెడ్డి. కుమార్‌స్వామి, అంజయ్య. వెంకట్రామిరెడ్డి, క్రాంతి. బుజ్జి, సుబ్బారావు తదితర రైతు నాయకులు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతితో వ్యవసాయం లాభసాటి

నింపుతోంది. రైతులు ఎప్పటి కప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకుంటూ, పశువుల ఎరువు లేదా పచ్చిరొట్ట ఎరువుల వాడకం ద్వారా నేల తల్లియొక్క ఉత్పత్తి సామర్థ్యాన్ని పదిల పరచుకుంటూ, భూసార పరీక్షానుసారం అవసరం మేరకు మాత్రమే ఎరువులు వాడుకుంటూ మరియు పురుగు మందులు వాడకంలో విచక్షణ పాటిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ , ఆరోగ్యకరమైన ఉత్పత్తులను పొందటంతో పాటు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చు అని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి విజయకుమారి , టీడీపీ మండల అధ్యక్షుడు రామినేని రాజా, జూపూడి గ్రామ సర్పంచ్ మతికాకి దేవమాతతదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి పి. యమ్. సుబానీ, వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్స్ ఎమ్. శ్రీనివాసరావు, బొడ్డపాటి వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి డి శైలజ తదితర అధికారులు పాల్గొన్నారు.

రవీంద్ర భారతికి అనుమతులు ఇవ్వొద్దు

మున్సిపల్ కమిషనర్ కలిసిన ఎస్ఆర్ఆర్ పూర్వ విద్యార్థులు

విశాలాంధ్ర-విజయవాడ: ఎస్ఆర్ఆర్, సివిఆర్ ప్రభుత్వ కళాశాలకు చెందిన స్థలంలో రవీంద్ర భారతి విద్యాసంస్థల భవనాల నిర్మాణానికి ఎటు వంటి అనుమతులు ఇవ్వొద్దం టూ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం మున్సిపల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేసింది.ఈ మేరకు బుధవారం విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్రను కళాశాల పూర్వ విద్యార్థి సంఘం నాయకులు దోనేపూడి శంకర్, మాజీ డిప్యూటీ మేయర్ చెరుకూరికృష్ణ కుమార్, పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్ష కార్యదర్శులు లంక జానయ్య, చిగురుపాటి యుగంధర్ తదితరులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం విజయవాడ నగర ప్రణాళిక విభాగపు ఉన్నతాధికారిని కలిసి పూర్వ విద్యార్థి సంఘ నాయకులు పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులు కలిసి చర్చించి ప్రభుత్వ కళాశాల స్థలాన్ని పరిరక్షించాలని ఆ దిశగా చర్యలు తీసుకుంటామని ప్రణాళిక విభాగం అధికారులు కమిషనర్ ఆదేశాలను పాటిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

చీరలపై తొలిసారిగా 40శాతం తగ్గింపు ప్రకటించిన తనైరా

విశాలాంధ్ర-విజయవాడ: టాటా ఉత్పత్తిదారులైన తనైరా ఆర్థిక సంవత్సరం 2025లో 30శాతం వృద్ధిని నమోదు చేసుకుంది. దీంతో నాణ్యమైన సహజమైన వస్త్రాలతో తయారు చేయబడిన చీరలు, రెడీ టువేర్ ఎంసెంబుల్స్, అస్టిచ్డ్ కుర్తా సెట్లు పండుగ లెహంగాలు వంటి విభాగాలలోని విస్తృత శ్రేణి ఉత్పత్తులపై 40% వరకు తగ్గింపును కొనుగోలుదారులకు అందిస్తోంది. ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తనైరా చీఫ్ సేల్స్ ఆఫీసర్ సొంప్రభ కుమార్ సింగ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా 41 నగరాల్లో 80 స్టోర్ ల బలమైన నెట్వర్క్, గో-టు ఎథ్నిక్ వేర్ గమ్యస్థానంగా తన స్థానాన్ని తనైరా మరింత బలోపేతం చేసుకుంటుందన్నారు.

అధికారులు అప్రమత్తం : కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో కురిసిన భారీ వర్షం దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. నగరంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షం దృష్ట్యా కమిషనర్ బుధవారం నగరంలో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ వర్షం నీరు రోడ్లపై నిలువకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. రాత్రివేళలైనా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారుల చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పర్యటనలో ఇంజనీరింగ్ ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

14న నిరసన దీక్షను విజయవంతం చేయండి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామరావు

విశాలాంధ్ర-చల్లపల్లి : బుడమేరు ముంపు శాశ్వత నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ ఈ నెల 14 న విజయవాడ ధర్నా చౌక్ వద్ద తలపెట్టిన నిరసన దీక్షను విజయవంతం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామరావు ఒక ప్రకటనలో కోరారు. గత ఏడాది ఆగస్టు, సెప్టెంబరులో బుడమేరు వాగులు, వంకలతో కలిసి ఉగ్రరూపం దాల్చి 50 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహంతో విరుచు కుపడి విలయతాండవం చేసిందని మరోసారి 'బెజవాడ దుఃఖదాయిని'గా రూపుదాల్చి ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాల ప్రజలను తీవ్రమైన ధన, ప్రాణ, పంట నష్టాన్ని కలుగచేసిన సంగతి గుర్తు చేశారు. దశదశ లేకుండా బుడమేరు ప్రవహించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'ఆపరేషన్ బుడమేరు'ను ప్రకటించారన్నారు. బుడమేరు ముంపు నివారణ చర్యలను చేపడతామని చెప్పిన ప్రభుత్వం ఆచరణలో ఎటువంటి కార్యాచరణ చూపకపోవడం విచారకరమన్నారు. 'ఆపరేషను బుడమేరు' ప్రకటించి 8 నెలలు కావస్తున్నా నిర్దిష్టమైన ప్రణాళికలేదని, ఆక్రమణలు తొలగించి ప్రత్యామ్నాయం చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. రానున్న వర్షాకాలపు సీజనను దృష్టిలో పెట్టుకొని, అధికవర్షాలు నమోదయితే మరలా విజయవాడ ముంపుకు గురయ్యే ప్రమాదం ఉదన్నారు. పూర్తి స్థాయిలో బుడమేరు ప్రక్షాళన చర్యలు చేపట్టి 160 కి మీ బుడమేరు పరివాహక ప్రాంతంలో ఆక్రమణలు తొలగించి, ఆధునీకరించి యుద్ధప్రాతి పదికన 'ఆపరేషన బుడమేరు'ను అమలుచేయాలని కోరారు. బుడమేరు ప్రారంభం నుండి వెలగలేరు రెగ్యులేటర్ పైభాగంలో నాలుగు వాగులపై నాలుగు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్స్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు వెలగలేరు రెగ్యులేటర్ నుంచి గుంటుపల్లి వ్యాగన్ వర్క్షాపు మధ్య కృష్ణానది వరకు మరో ఛానల్ త్రవ్వి వరదను డైవర్షన్ చేయవచ్చు. ఈ రెండిటివల్ల 60% వరకు బుడమేరు వరదను కంట్రోలు చేయాలన్నారు. విజయవాడ నగరంలో బుడ మేరు సహజ ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఆక్రమణలను తొలగించి ప్రత్యామ్న యం కలుగ చేయాలన్నారు. ఏలూరు కాలువ ఎనికేపాడు అండర్ టన్నెల్ 62 మీటర్ల వెడల్పు చేయాలి. యు.టి.ను ఆధునీకరించాలన్నారు. మంతెన - కేసరపల్లి వద్ద కూలిపోయిన వంతెనను పునర్నిర్మించాలని కోరారు. బుడమేరు ప్రారంభం నుండి సముద్రంలో కలిసేవరకు ఉన్న వంతెనల ఎత్తు పెంచాలని డిమాండ్ చేశారు. తూములను వెడల్పు చేసి, రోడ్డు మార్గంలో ఉన్న చప్టాలను తొలగించి వంతెనలు నిర్మించాలని కోరారు. యుద్ధ ప్రాతిపదికపైన రైతాంగానికి నష్టం జరుగకుండా ముంపు నివారణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. బాధితులంతా 14న జరిగే నిరసన దీక్షకు తరలి రావాలని పిలుపునిచ్చారు.

'ఆపరేషన్ బుడమేరు' ధర్నాకు తరలిరండి

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఉమామహేశ్వరరావు

విశాలాంధ్ర-గన్నవరం : ఆపరేషన్ బుడమేరు అమలు చేయాలని బుడమేరు ముంపునకు శాశ్వత పరి ష్కారం చేయాలని ఈ నెల 14న విజయవాడ ధర్నా చౌక్‌లో జరిగే ధర్నాను రైతులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కమాల ఉమామహేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. బుధవారం గన్నవరం సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బడమేరు ప్రారంభం నుండి వెలగలేరు రెగ్యులేటర్‌పై నాలుగు వాగులో రిజర్వాయర్ నిర్మించాలని, వెలగలేరు రెగ్యులేటర్ నుంచి గుంటుపల్లి వ్యాగన్ వర్క్ షాప్ మధ్య కృష్ణానది వరకు మరో ఛానల్‌తో వరదను డైవర్షన్ చేయవచ్చని అన్నారు. విజయవాడలో బుడమేరు సహజ ప్రవాహానికి అడ్డుగా ఉన్న గురపు డెక్క, తూటుకాడ తొలగించి అక్రమాలను తొలగించి ప్రత్య న్యాయం కలుగజేయాలి, ఏలూరు కాలువ ఎనికెపాడు అండర్ టన్నెల్ నిర్మించాలని, అండర్ ట న్నెల్ 62 మీటర్లు వెడల్పు చేయాలి, బుడమేరు కట్టలు ఎత్తు పెంచి వెడల్పు తూములను చేయాలని, రోడ్డు మార్గంలో ఉన్న చట్టాలను తొలగించి వంతెనలు నిర్మించాలని కోరారు. కృష్ణాజిల్లాలోని వెల్వారు మంతెన తెన్నేరు దిగువన ఉన్న బుడమేరు 6 గళ్లను వెంటనే పూడ్చాలని, ఖరీఫ్ పంటలు వేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని, అయితే బుడమేరు గళ్ళ పూడ్చినందున రైతులు వ్యవసాయ పనులకు ఎదురుచూస్తు న్నారని వెంటనే పూడ్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు శనగల సుబ్బారెడ్డి, కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి, కట్టవరపు విజయారావు, నూతక్కి మోహన్‌రావు పాల్గొన్నారు.

రహదారి అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: మండలంలోని తెల్లదేవరపల్లి గ్రామ పంచాయతీలోని ఒక రహదారిని సిసి రహదారిగా అభివృద్ధి చేసే పనులను ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచి రాయల నాగరాణి, పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.35 వేలు ఇవ్వాలి

విశాలాంధ్ర,మచిలీపట్నం : కనీస వేతనం 35 వేల రూపాయలు తక్షణమే అందజేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం ఫిలిప్స్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ఎదుట బుధవారం ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యశాలలో పనిచేయుచున్న కాంట్రాక్ట్ వర్కర్స్, సెక్యూరిటీ గార్డ్స్ వివిధ రంగాల్లో పనిచేయుచున్న వేలాదిమంది కార్మికులను మెడికల్ కాంట్రాక్ట్ కార్పొరేషన్ గా ఏర్పాటుచేసి కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఏఐటీయూసీ నియోజవర్గ కార్యదర్శి ఓ.ఎల్ రావు మాట్లాడుతూ

కాంట్రాక్ట్ కార్మికులు ఎంతో శ్రమకోర్చి ప్రాణాలు సైతం లెక్క చేయకుండా శ్రమిస్తారని, వీరికి ఇవ్వాల్సిన మెడికల్ అలవెన్స్ వెంటనే అందజేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఫణీంద్ర, యూనియన్ అధ్యక్షులు జి దుర్గాప్రసాద్, జోసఫ్, విజయవాడ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి మట్ట సంధ్య, పి లక్ష్మి, రాణి, రాజేశ్వరి, సునీత, సిహెచ్ శిరీష, చిట్టెమ్మ, విజయ్ కుమార్, దుర్గ కమల తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మృతి

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటకు చెందిన గ్రామ ప్రముఖుడు, వ్యాపారవేత్త సుగ్గల వెంకటేశ్వర రావు(69) బుధవారం మధ్యాహ్నం హఠాన్మరణం చెందారు. ఇంటి వద్ద ఉన్న సమయంలో గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. ఏలూరు జిల్లా ముసునూరు మండలం రమణక్కపేటలోని నిరుపేద కుటుంబానికి చెందిన వెంకటేశ్వరరావు 80వ దశకంలో ఉపాధి కోసం విస్సన్నపేటకు వచ్చి, స్థిరపడ్డారు. చిరు వ్యాపారిగా మొదలైన ఆయన కష్టపడి, ఈ ప్రాంతంలోనే పేరున్న వ్యాపారవేత్తగా ఎదిగారు. కొండపర్వ గ్రామ సమీపంలో తన సొంత డబ్బుతో శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయం నిర్మించి, పూజాకార్యక్రమాలతో పాటు, నెలకు ఒకరోజు పెద్దఎత్తున అన్నసమారాధన చేస్తున్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

నెమలి శ్రీ వేణుగోపాలస్వామి మాస కల్యాణం

విశాలాంధ్ర-గంపలగూడెం : మండలంలోని, నెమలిలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో బుధవారం శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత, శ్రీ వేణుగోపాలస్వామి వారి మాస కళ్యాణం ఘనంగా జరిగినది. ఈ మాస కళ్యాణంలో 16 మంది దంపతులు పీటల మీద కూర్చుని శ్రీ వేణుగోపాల స్వామి వారికి కన్యాదానం చేశారు. ఆలయ అర్చకులు తిరునగరి. గోపాలచార్యులు స్వామివారికి ముందుగా ప్రత్యేక పూజలు, అలంకరణలు చేశారు. అనంతరం వేదమంత్రాలతో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని వీనుల విందుగా నిర్వహించారు.

రోడ్లన్నీ సీసీరోడ్లుగా తీర్చిదిద్దుతాం

విశాలాంధ్ర-గంపలగూడెం : పెద్ద కొమిరలో ఎన్టీఆర్ విగ్రహానికి తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రూ.70 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పి ఎడమ కాల్వ అభివృద్ధి కమిటీమాజీ చైర్మన్ ఎనమద్ది.పుల్లయ్య చౌదరి, మాజీ జెడ్పిటిసి సభ్యులు డి.వి. కృష్ణారావు ,పిఏసిఎస్ మాజీ చైర్మన్ వేముల .వెంకటేశ్వరరావు (బాలయ్య), గ్రామ సర్పంచ్ వేముల. కస్తూరి, టీడీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే కూటమి లక్ష్యం

విశాలాంధ్ర-పమిడిముక్కల: గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో గ్రామాలు అభివృద్ధి శూన్యమని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాలకు మహర్దశ పట్టిందని ఎమ్మెల్యే వర్ల కుమార రాజా అన్నారు.బుధవారం మర్రివాడ లో రూ.23.60 లక్షలతో వేసిన సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యంజిఎన్ఆర్జిఎస్ నిధులతో సిసి రోడ్లను నిర్మించామని, మిగిలిన రోడ్ల అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫ్రాన్సిస్ జక్కా శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

రూ.50 లక్షలతో ఆక్వా లాబ్

విశాలాంధ్ర-కృత్తివెన్ను: రాష్ట్ర మత్స్య శాఖ ఆధ్వర్యంలో 50 లక్షల రూపాయల నిధులతో నిర్మించే ఆక్వా లాబ్ కు స్థానిక శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ బుధవారం శంకుస్థాపన. మండలంలోని పంటిల్లు గ్రామం వద్ద ఆక్వా రైతులకు ఉపయోగపడే విధంగా ఆధునిక సౌకర్యాలతో ఆక్వా ల్యాబ్ ను నిర్మించినట్లు కాగిత తెలిపారు. ఐంటుమిల్లి కృత్తివెన్ను ప్రాంతాల్లోని ఆక్వా రైతులకు ఈ ల్యాబ్ ఉపయోగారంగా ఉంటుందని అన్నారు. కృత్తివెన్నులో 20 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తిరుమాని రామతులసి, డీసీ చైర్మన్ నెక్కంటి విజయ భాస్కరరావు, నాగిడి చెన్నకేశవరావు, కూనసాని చిన్నా , యాదిరెడ్డి కొండ, నడకుదిటి అంజనేయులు పాల్గొన్నారు.

చిట్టి తిరుపతిగా వెలుగొందుతున్న చిట్టినగర్ వెంకటేశ్వరస్వామి దేవస్థానం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): శ్రీ పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం 14వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవం లో భాగంగా విద్యుత్ అలంకరణలతో, చలువ పందిరలు వేసి దేవస్థానం ప్రాంగణంలో ఐదు రకాల హోమగుండం లు తయారుచేసి బుధవారం మొదటి రోజు ఉదయం 6 గంటలకు కృష్ణానది తీరాన 108 మంది పుణ్యస్త్రీ లచే దుర్గా ఘాట్ నుండి 108 కళాశ లతో కృష్ణా జలాలను తీసుకువచ్చి పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామికి 108 కళాశఅభిషేకం చేసి పాలు పెరుగు తేనె నెయ్యి పంచామృతాభిషేకాలు జరిగాయి. అనంతరం స్వామివారిని పెండ్లి కుమారుడుగా చేసినారు. సాయంత్రం విశ్వక్సేన పుణ్యాహవచనం, అఖండ దీపారాధన,అంకురార్పణ, వాస్తు పూజ,వాస్తు హోమం, దీక్షాచరణ, కంకణ ధారణ గరుడ ఆరాధన,తీర్థ ప్రసాద వినియోగం జరిగినది. తదనంతరం దేవస్థానం కమిటీ వారు ఏర్పాటు చేసిన ప్రసాదములను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఖానస ఆగమోక్తంగా పాంచానిక దీక్షతో జరుగుతోంది. దేవస్థానం కార్యదర్శి డాక్టర్ మరుపిళ్ళ హనుమంతరావు కోశాధికారి న్యాయవాది పిళ్ళా శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సహాయ కార్యదర్శి పొట్నూరి రాజా, వైస్ ప్రెసిడెంట్ మరుపిళ్ళ సత్యనారాయణ, కామందుల నరసింహారావు బంక హనుమంతరావు, పోతిన ధర్మరావు, పోతిని సాంబశివరావు, రాంపిళ్ల వాసు,తమ్మిన శ్రీనివాసరావు, పిళ్ల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం : ఎమ్మెల్యే కొలకపూడి

విశాలాంధ్ర-ఎ.కొండూరు : కార్పొరేట్‌కు ధీటుగా సర్కారు బడుల్లో విద్యా ప్రమాణాలు పెంచి, విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఎ. కొండూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సర్వ శిక్ష అభియాన్ నిధులు ఒక కోటి 64 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న ఆరు డార్మెంటరీ అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా స్థానిక టిడిపి నాయకులతో కలిసి పాఠశాల తరగతిగదులను, మరుగుదొడ్లను పరిశీలించారు. తిరువూరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మెరుగైన ఫలితాలు సాధించారని, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు త్వరలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ ఫైనాన్స్ డైరెక్టర్ వాసం మునియ్య, మండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, జడ్పిటిసి భూక్యాగనియా,మండల ప్రధాన కార్యదర్శి వనపర్ల దేవిడ్ రాజు, మండల తెలుగు యువత అధ్యక్షుడు సాదం నరసింహారావు, షేక్ కరిముల్లా, ఎంఈఓ 2 కేశవరావు,బి. విశ్వభారతి, టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

టిప్పర్ కిందపడి మహిళ మృతి

విశాలాంధ్ర-అవనిగడ్డ: అవనిగడ్డ కోడూరు ప్రధాన రహదారిలో టిప్పర్ ఢీకొని మహిళ మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం నాగాయలంక మండలం పరచివర పంచాయతీ పరిధిలోని గణిపేశ్వరం శివారు ఢిల్లీ గ్రామనగరికి చెందిన చాట్రగడ్డ సువార్త (42) బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో టిప్పర్ ఢీకొని మృతి చెందింది. మృతురాలు కూలి పనుల నిమిత్తం అవనిగడ్డ మూడవ వార్డులో నివాసం కొత్తపేట వెళ్తుండగా లక్ష్మీ టాకీస్ సమీపంలో ద్విచక్ర వాహనం వీరి వాహనానికి అడ్డు రావడంతో సువార్త కింద పడిపోవడం ఎదురుగా వస్తున్న టిప్పర్ వెనక చక్రాలు సువార్త మీదుగా వెళ్లడంతో మృతి చెందింది. మృతి చెందిన సువార్తకు భర్త ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై కేసులు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ అదనపు డీసీపీ ఎబీఎల్ ప్రసన్నకుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నగరంలో ద్విచక్రవాహనాలు, ఆటోలు, కార్లు, ఇతర వాహనాలు నడిపే వారు వాహనానికి నంబర్ ప్లేట్ సరిగా కనబడకుండా నిమ్మకాలు, పోస్టర్లు అడ్డుపెడుతున్నారని, అలాగే కొంత మంది వాహన చట్టానికి వ్యతిరేకంగా నెంబర్ ప్లేట్లను మార్చి నడుపుతున్నారని పేర్కొన్నారు. అలాగే సినిమా హీరోలు ఫోటోలు పెడుతున్నారని తెలిపారు. హెల్మెట్ తలకు ధరించడకుండా బైక్ వెనుక వైపు తగిలించుకుని బైక్ నడుపుతున్నారని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్ వద్ద స్టాప్ లైన్ దాటి ముందుకు వెళ్లి సిగ్నల్ జంప్ చేస్తున్నారని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జూన్ 1వతేదీ నుంచి 10వతేదీ వరకు ఈ విధంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 751 కేసులు నమోదు చేసి రూ.7.85లక్షలు జరిమానా విధించడం జరిగిందన్నారు. వాహనాదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు.

CHANGE OF NAME

I PHANI SATYA SAI KAMALA KUMARI PINGALI (old name), D/O PINGALI SURYA MOHANA RAO Residence of 23-33-19, Rama Krishna Enclave, Amali School Street, Vijayawada-11, NTR District A.P. I have changed my name to BODDAPATI SATYA SAI KAMALA (new name) W/o. B.V.N. SRINIVAS (Divorce) Henceforth. I will be called as BODDAPATI SATYA SAI KAMALA (new name), W/o. B.V.N. SRINIVAS (Divorce) for all Purposes

ది స్వశక్తి మర్కంటైల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ నెం. జి. 3069

డోర్ నెం. 40-4-5ఎ, జాస్తి వెంకటరత్నం వీధి, లబ్బీపేట, విజయవాడ-520 010

ఫోన్: 0866-2472530, 2472630

27వ మహాజన సభ మీటింగు నోటీసు

('ఎ' తరగతి సభ్యులకు మాత్రమే)

ది స్వశక్తి మర్కంటైల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ (నెం.జి 3069) డోర్ నెం. 40-4-5ఎ, జాస్తి వెంకటరత్నం వీధి, లబ్బీపేట, విజయవాడ-10, వారి 27వ మహాజన సభ సమావేశము **శనివారము ది. 28-06-2025 ఉదయం 10 గంటలకు** శాంతి ప్లాజా, గాయత్రి నగర్, రింగ్ రోడ్, విజయవాడ అవరణలో ఏర్పాటు చేయడమైనది. కావున ఈ బ్యాంకు నందలి 'ఎ' తరగతి సభ్యులందరూ మహాజన సభలో పాల్గొని మహాజన సభను జయప్రదం చేయవలసినదిగా కోరడమైనది.

పాలకవర్గం వారి అనుమతితో...

విజయవాడ, 11-06-2025

వల్లభనేని రవి
ముఖ్య కార్యనిర్వహణాధికారి

దస్తావేజులు పోయినవి

నా క్లయింట్ **కోడూరు కోకిలాంబ** భర్త రంగారావు, గుడివాడలోని 17/656 నివాశి, అమెకు గుడివాడలోని మందపాడులో ఆర్.ఎస్. నెంబర్ 76-2లో ఏసి. 2-77 1/2 సెంట్లు వ్యవసాయ భూమి కలదు. సదరు ఈ ఆస్తి అమె భర్తగారు అమె పేరు ధఖలు రాసి దాక్యుమెంట్ నెంబర్ **580/1972** రిజిష్టర్ అయినది. సదరు **దస్తావేజుకు 686/1967, 1392/1968 మరియు 1393/1968** లింక్ దాక్యుమెంట్లుగా కలవు. సదరు **4 దాక్యుమెంట్లను** కవరులో పెట్టి ఫోటోస్టాట్ తీయించుటకు కన్నెర కాంప్లెక్స్‌లోని జిరాక్స్ షాపుకి వెళ్ళి చూడగా సంచిలో కవరు కనిపించలేదు. దారి మధ్యలో పోయినది. ఎంత వెతికినను కనబడలేదు. ఎవరికైన దొరికిన యెడల నా క్లయింట్‌కు గాని నాకు గాని ఇవ్వవలసినదిగా జనులందరిని కోరుచున్నాను.

వై.ఎస్.వరప్రసాద్, బి.కాం. బి.ఎల్.
అడ్వకేట్, గుడివాడ
సెల్ : 7396171172

కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇవ్వాలి

విశాలాంధ్ర-తిరువూరు: సీజన్ ప్రారంభంలో అన్నదాత పథకాన్ని అమలు చేయాలి. కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలను పునఃపరిశీలించి, స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం సమగ్ర ఉత్పత్తి వయానికి 50%, కలిపి ముద్దలు ధరలు ప్రకటించి చట్టభద్దత కల్పించాలని అని అన్నారు. కౌలు రైతుల రక్షణ కోసం కౌలు రైతు చట్టాన్ని తీసుకురావాలని, కౌలు రైతు గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కైలు రైతుల సంఘం తిరువూరు నియోజకవర్గ కమిటీ, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్ కె నాగుల్ మీరా ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దారు కార్యాలయంలో ధర్నా చేసి వినతిపత్రం ఇచ్చారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, ఎస్కె నాగుల్‌మీరా, పట్టణ కార్యదర్శి మాలపాటిఉదయ్ మాట్లాడుతూ రైతులకు సాగు ఖర్చులను దృష్టిలో పెట్టుకొని పంట రుణాలు రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం హామీ లేని పంట రుణాలు 2 లక్షల వరకు ఇవ్వాలని అన్నారు. రైతులకు ఎద్దులు, ట్రాక్టర్లను, వ్యవసాయ పనిముట్లను సబ్సిడీతో రైతులకు అందిస్తే వ్యవసాయ రంగం రైతులు అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. రైతులకు కౌలు రైతులకు వడ్డీ లేకుండా రుణాలు మంజూరు చేయాలని, కౌలు రైతులకు అవసరమైన ఎరువులు పురుగుమందులు విత్తనాలు సూక్ష్మ పోషకాలు 90 శాతం సబ్సిడీతో ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కే సుభాని, పల్లపు మురళి, సునీల్, గురుబ్రహ్మం, బాణాల అశోక్, నరసింహారావు, షేక్ మస్తాన్, ఎస్.కె యాకోబు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు హక్కులు కల్పించండి

సీహెచ్ దుర్గా కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు హక్కులు కల్పించినట్లు వ్యవసాయ రంగంలో కీలకంగా ఉన్న వ్యవసాయ కార్మికులకు హక్కులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సీహెచ్ దుర్గా కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. బికేఎంయు పిలుపు మేరకు మైలవరం నియోజకవర్గంలో ఆయా మండలాల వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మైలవరం రెడ్డిగూడెం ఇబ్రహీం పట్నం జి కొండూరు మండలాల రెవెన్యూ కార్యాలయ ల వద్ద మంగళవారం ధర్నాలు నిర్వహించి వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు జి రాము కన్నా వెంకటేశ్వరరావు షేక్ సుభాని డి బుజ్జి నాగరాజు, పెద బాలు నాయక్ కారుమూరి రత్నకుమారి సందీప్ నాగేష్ ఆంబోతు నాగేషు బాణావతి భాష అజ్మీర పిండే ఆంగోతి చిన్నమ్మాయి, జమ్మి వెంకటేశ్వరావు జర్పీ బాలయ్య పి సోమయ్య సాంబయ్య తదితరులు నాయకులు పాల్గొన్నారు.

అక్షరాలతో లక్షలు దోచుకుంటున్న కార్పొరేట్ విద్యాసంస్థలు : సాయికుమార్

విశాలాంధ్ర-గన్నవరం : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య, నారాయణ రవీంద్రభారతి కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు అక్షరాల పేరుతో లక్షల రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి దోచుకుంటున్నారని, అంతేకాకుండా 15 వేల నుంచి 35 వేల వరకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ పేరుతో వారి కళాశాల పాఠశాల పేర్లు ముద్రించి అమ్ముతున్నారని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సాయికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) గన్నవరం నియోజకవర్గం ఆధ్వర్యంలో శ్రీ చైతన్య, నారాయణ, రవీంద్ర భారతి పాఠశాలలో అక్రమంగా పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫామ్ స్టేషనరీ ఐటమ్స్ అమ్ముతున్న వాటిని తీసుకొని వచ్చి పాఠశాల గేటు ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ ఇలా తరచుగా జరుగుతున్నా పాఠశాల కళాశాలలపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించకపోతే ఏఐఎస్ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితిగా రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపైన ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుడదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కృష్ణా డిస్ట్రిక్ట్ సెక్రటరీ సాదిక్ బాబు, గన్నవరం నియోజవర్గం కార్యదర్శి సిద్దు నాయకులు ప్రిన్స్, రోహిత్, అవినాష్, హుస్సేన్, మణికంఠ పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఎస్ఐకు ఎస్పీ అభినందనలు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కృష్ణాజిల్లా క్రైమ్ మీటింగ్ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన పోలీస్ అధికారులకు నగదు బహుమతులు అందజేసి అభినందించారు. ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడి చలానాలు విధించబడి ఎప్పటి నుంచో మరుగున పడి ఉన్న 1927 చలానాలు వసూలు చేయడం ద్వారా సుమారు రూ.32 లక్షల నగదు ప్రభుత్వ ఖజానాకు జమ చేశారు. విధి నిర్వహణలో ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వర రావు ప్రతిభకు గుర్తింపుగా నగదు రివార్డును ఎస్పీ ఆర్. గంగాధర రావు చేతుల మీదుగా అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బందరు ట్రాఫిక్ పోలీసులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

వరి నారుమడులకు జీవం పోసిన వర్షం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో మృగశిర కార్తిలో కురిసిన తొలి వర్షం ఖరీఫ్ పనులకు స్వాగతం పలికి వరినారుమడులకు ఊపిరి పోసింది. ఈనెల 9వ తేదీన ప్రారంభమైన మృగశిర కార్తెలో ఎండలకు తల్లడిల్లిన జనం మంగళవారం అర్ధరాత్రి నుంచి ఉరుములు పిడుగులు మెరుపులతో కూడిన వర్షం ఉపశమనం కలిగించింది. మండలంలో 69.4 మిమీగా నమోదైన వర్షం వారం పదిరోజులలో పోసిన వరి నారుమడులకు జీవం పోసింది.

ఏరువాక పౌర్ణమికి రైతన్నలు వ్యవసాయానికి శ్రీకారం

విశాలాంధ్ర అవనిగడ్డ: రైతులు ఖరీఫ్ సీజన్ రావడంతో వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు బుధవారం ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని పలువురు రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించే ముందు భూమి పూజ చేయడం ఆనువాయితీగా వస్తుంది వేసవి ఎండలకు వీడ్కోలు పలుకుతూ తొలకరి రావడంతో పవిత్రమైన ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని రైతన్నలు నాగలికి పూజ చేసి ఎద్దుల కొమ్ములకు రంగులు వేసి గజ్జల పట్టీలతో ఎద్దులను అలంకరించి కాడి నాగలి ఎద్దులను పసుపు కుంకుమలు రాసి పూజాలు నిర్వహించి పంటలు బాగా పండాలని మనసు పూర్తిగా కోరుకుంటూ వర్షాలు సమృద్ధిగా కురవాలని దేశం సుభిక్షంగా ఉండాలని దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ హారతులు ఇచ్చి దుక్కులు ప్రారంభించారు

కూచిపూడిలో...

శ్రీవిశ్వావసునామసంవత్సర జేష్ఠ శుక్లపౌర్ణమి ఏరువాక పౌర్ణమి కావడంతో బుధవారం రైతులు వ్యవసాయ పనులు ముమ్మరంగా చేపట్టారు. వ్యవసాయ పనులు చేసే ఎద్దులకుపూజ,భూమి పూజ చేసి అరక(నాగలి) తో భూమి దున్నుకొని వరి నారుమడులు పోసుకోవడంలో రైతులు నిమగ్నమయ్యారు.

మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర, ఉయ్యూరు : పట్టణంలో మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ చెప్పారు. స్థానిక ఆరో వార్డులో నూతనంగా నిర్మించ నున్న సిసి సిసి డ్రైన్ మరియు తారు రోడ్లకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పంద్రంగి చిరంజీవి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గురునాధరావు పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

బుడమేరు ముంపు శాశ్వత నివారణ చేపట్టాలని 14న నిరసన దీక్ష

విశాలాంధ్ర-గుడివాడ : ఆపరేషన్ బుడమేరును అమలు చేయాలని, ముంపునకు శాశ్వత నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ నెల 14న విజయవాడ ధర్నాచౌక్‌లో చేపట్టే నిరసనకు బుడమేరు పరివాహక ప్రాంతాల రైతులు, గ్రామల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ గుడివాడ నియోజవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఏలూరురోడ్డులోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ గుడివాడ నియోజకవర్గ సహాయకార్యదర్శి చింతలూరి సత్యనారాయణ, సభ్యులు డి.రామకృష్ణలతో కలసి నియోజవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు మాట్లాడుతూ ఇటీవల బుడమేరు ముంపునకు గురి అయినప్పుడు గుడివాడ నియోజవర్గంలోని నందివాడ మండలంలో గండ్లు పడిన అరిపిరాల, జనార్ధనపురం, ఓగిరాల, చిన్నలింగలలో బుడమేరు గట్టు బలహీనంగా ఉండడంతో ఎన్నో పంటలు, చేపల చెరువులు దెబ్బతిన్నయన్నారు. బుడమేరు ప్రవాహం వల్ల ఒదుటుమేరక, రామపురం, పెద్దలింగల, చిన్నలింగల, పుట్టగుంట, జనర్ధనపురం, అరిపిరాల, పోలాసివారి పాలేం, చేదుర్తిపాడు గ్రామలు ముంపు బారిన పడ్డాయన్నారు. బుడమేరులోని ఆక్రమణలు తొలగించి, ఆధునీకరించి, ఆపరేషన్ బుడమేరును అమలు చేయాలని కోరుతూ ఈ నెల 14న విజయవాడలో జరిగే నిరసన దీక్షలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఎమ్మెల్యే కాగితను కలిసిన కమిషనర్

విశాలాంధ్ర-పెడన : నెల్లూరులో సూపరింటెండెంట్‌గా పని చేస్తూ ఇటీవల పదోన్నతి పొంది పెడన మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన లింగారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్‌కి పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.

కౌన్సిల్ అజెండాపై మేయర్ భాగ్యలక్ష్మి సమీక్ష

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : జూన్ 13న జరిగే కౌన్సిల్ ఎజెండాపై నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి స్థానిక నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్లో బుధవారం వివిధ శాఖాధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సమావేశంలో కౌన్సిల్ ఎజెండా, అదనపు ఎజెండాలతోని ప్రతిపాదనలను ఆయా శాఖాధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరాభివృద్ధి, ప్రజల సంక్షేమానికి సభ్యులు ఇచ్చిన ప్రతిపాదనలను అధికారులు సహకరించాలని, ప్రజల కోసం నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ తోడుగా ఉండాలన్నారు. చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఇన్చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యకుమారి, పి.సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సురేష్, శ్రీనివాస్‌రెడ్డి, సామ్రాజ్యం, యూసీడీ పీవో పి.వెంకటనారాయణ, అకౌంట్స్ ఎగ్జామినర్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ సత్యనారాయణమూర్తి, అమృత జేడీ, ఇన్చార్జ్ ఎస్టేట్ ఆఫీసర్ డాక్టర్ లత, రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లురావు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సోమశేఖర్‌రెడ్డి, బయాలజిస్ట్ సూర్యనాయక్ పాల్గొన్నారు.

తహశీల్దార్‌ హేనాప్రియ బాధ్యతలు

విశాలాంధ్ర-పెదనందిపాడు : తహశీల్దారుగా హేనాప్రియ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు ఆర్డీవో కార్యాలయం నుంచి బదిలీపై ఆమె పెదనందిపాడు వచ్చారు. కార్యాలయ సిబ్బంది ఆమెకు ఘనంగా స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన

విశాలాంధ్ర-పెదనందిపాడు : మండల పరిధిలోని నాగభైరవవారిపాలెంలో రూ.10 లక్షల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో డ్రెయిన్లు, సీసీ రోడ్లకు మండల అభివృద్ధి అధికారి జి.లక్ష్మీదేవి బుధవారం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.

మున్సిపల్‌ కమిషనర్‌గా ఓబులేసు

విశాలాంధ్ర-తెనాలి : గుంటూరు మున్సిపల్‌ కార్పొరేషన్‌ అదనపు కమిషనర్‌గా పనిచేస్తున్న చల్లా ఓబులేసు బదిలీపై తెనాలి మున్సిపల్‌ కమిషనర్‌గా నియమితుల య్యారు. కొవ్వూరు, తుని, రామచంద్రాపురం, గుంతకల్లు, శ్రీకాకుళం కార్పొరేషన్లలో కమిషనర్‌గా ఆయన పనిచేశారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న బండి శేషన్న నంద్యాల కార్పొరేషన్‌కు బదిలీ అయ్యారు.

తెనాలి ఫైర్‌ ఆఫీసర్‌గా వేణుగోపాలరావు నియామకం : తెనాలి అగ్నిమాపక కేంద్రం అధికారిగా జిల్లా అసిస్టెంట్‌ ఫైర్‌ ఆఫీసర్‌ ఎస్‌.వేణుగోపాలరావు నియమితుల య్యారు. ఇప్పటి వరకు నెల్లూరులో విధులు నిర్వర్తించిన ఆయన తాజా బదిలీల్లో భాగంగా తెనాలిలో బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వేణుగోపాలరావుకు సిబ్బంది అభినందనలు తెలిపారు.

ప్రాతూరులో ఆంధ్రప్రదేశ్‌ ప్రజా నాటిక కళా పరిషత్‌ నూతన కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రాతూరులో బుధవారం ఆంధ్రప్రదేశ్‌ నాటిక కళాపరిషత్‌ నూతన కార్యాలయాన్ని ఏపీ నాటక కళాపరిషత్‌ చైర్మన్‌ గుమ్మడి గోపాలకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్‌ కళ్యాణ్‌కు కళలు, కళాకారుల పట్ల ఎక్కువ మక్కువ ఉందని అన్నారు. రెండవసారి నాకు నాటక అకాడమీ చైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నాటక వికాసానికి కళాకారులు, రచయితలు, నటులు, నటీమణులు, పరిషత్‌ నిర్వాహకులు, దేవస్థానంలో కమిటీలు, నాటక పోషకులు అందరి సహకారంతో ముందుకు వెళ్తామని అన్నారు. నాటక రంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి కందుల దుర్గేష్‌ అండగా ఉన్నారని అన్నారు. యువ గళం పాదయాత్రతో శత్రువుల గుండెల్లో సంచలనం పుట్టించిన యువ నేత నారా లోకేష్‌ అని కొనియాడారు. ఈ ప్రాంతంలో లోకేష్‌ క్రీడా ప్రాంగణం ఉందని ఇది కూడా కళా ప్రాంగణంగా మారుస్తామన్నారు. టీడీపీ ప్రాతూరు పార్టీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్‌, కోగంటి ప్రసాద్‌, పి.నాగేశ్వరరావు, కె.సత్యనారాయణ, సిహెచ్‌ సాంబశివరావు, పి.రంగనాయకులు, వై.హరిబాబు, హసన్‌, పి.నాగేశ్వర రావు, పి.నరసింహారావు, ఏ.సాంబశివ రావు, పి.వీరయ్య, కె.కోటేశ్వరరావు, సిహెచ్‌ మోహన్‌ రావు, జి.రత్తయ్య, ఎస్‌.బిజ్జి రాజు, పి.బాబూరావు, జోషి, కోటేశ్వరరావు, కె.రవేంద్ర, పి.వంశీ, డి.అనిల్‌, ఎస్‌.నరేంద్ర పాల్గొన్నారు.

లాం ఫాంలో ఏరువాక

విశాలాంధ్ర-తాడి కొండ : ఆచార్య ఎన్జీ రంగా విశ్వ విద్యాలయం లాం ఫాంలో బుధవారం ఏరువాక పౌర్ణమి కార్యక్రమం జరిగింది. సాంప్రదాయంగా ఎద్దులతో అరకదున్నారు. విత్తనాలు నాటారు. ఈ సందర్భంగా వీసీ ఆర్‌.శారద జయలక్ష్మి దేవి మాట్లాడారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా పడి పాడి పంటలతో రైతులు, రాష్ట్రం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీవీ సత్యనారాయణ, జి.శివన్నారాయణ, బీవీఎస్‌ ప్రసాద్‌, ఏ.మణి, డి.సంపత్‌ కుమార్‌, జి.కరుణాసాగర్‌, ఏవీ రమణ, కె.రాధిక, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఏడాది పాలన: వల్లంరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కూటమి ప్రభుత్వ ఏడాది పాలన ఆంధ్రప్రదేశ్‌ను మద్యాంధ్రప్రదేశ్‌గా తయారైందని, అవినీతి పరాకష్టకు చేరిందని, సంక్షేమ పాలనలో అట్టడుగుకు చేరిందని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి విమర్శించారు. బుధవారం జనచైతన్య వేదిక హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ఒక లక్షా 58వేల 604 కోట్ల రూపాయల అప్పులు చేసి రికార్డు సాధించిందన్నారు. ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న హామీల్లో 20 శాతం కూడా అమలు చేయలేదని విమర్శించారు. ప్రతి నెల ఏదో ఒక ఈవెంట్‌తో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుం దని, ఏడాది కాలంలో ఒక్క ప్రభుత్వ ఉద్యో గం కూడా నిరుద్యోగులకు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. అధికంగా పిల్లలను కనమని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునివ్వటం అవివేకమని, అక్షరాస్యతలో భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌ 32వ స్థానంలో ఉందని, తలసరి ఆదాయంలో దక్షిణ భారతదేశంలో అట్టడుగున ఉన్నామన్నారు. 2047 స్వర్ణాంధ్రప్రదేశ్‌ బదులు ప్రజలు అధికారం ఇచ్చిన 2029 వరకు అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలన్నారు. డి-అడిషన్‌ కేంద్రాలను బలోపేతం చేసి విస్తృత ప్రచారం చేయాలని కోరారు.

సాహిత్య రంగంలో దయానంద్‌ కృషి అభినందనీయం

విశాలాంధ్ర-గుం టూరు కలెక్టరేట్‌ : ప్రముఖ రచయిత కాట్రగడ్డ దయానంద్‌ వ్యాసాల సంపుటి సాహిత్య సందర్భాలు ఆవిష్కరణ స్థానిక గొట్టిపాటి కళ్యాణ మండపంలో జరిగింది. ఆవిష్కరణ చేసిన విజయవాడ పోస్టుమాస్టర్‌ జనరల్‌ డీఎస్‌వీఆర్‌ మూర్తి మాట్లాడుతూ ఒకవైపు ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ సాహిత్య రంగంలో దయానంద్‌ కృషి చేయడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు. వృత్తి ప్రవృత్తులను సమతూకంగా నిర్వహించడం చాలా కష్టసాధ్యమని దానిని అవలీలగా సాధించిన వాళ్లు ఎంతోమంది తపాలా శాఖలో ఉన్నారని చెప్పారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ప్రముఖ విమర్శకులు పెనుకొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అభ్యుదయ వామపక్ష సాహిత్య దృక్పథంతో దయానంద్‌ రచనలు చేసినట్లు వివరించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన పాపినేని శివశంకర్‌ దయానంద్‌ వ్యాసాల్లోని విలక్షణతను సోదాహరణంగా వివరించారు. ఈ సభలో కందిమల్ల శివప్రసాద్‌, బండ్ల మాధవరావు, పారా అశోక్‌, భూసురపల్లి వెంకటేశ్వర్లు, శ్రీరామ కవచం సాగర్‌, నల్లూరి రుక్మిణి, క్రోసూరు రవికుమార్‌, ఎస్‌ఎం సుభాని, కాంతి పాల్గొన్నారు. అనంతరం జరిగిన దయానంద్‌ ఉద్యోగ విరమణ అభినందన సభలో ప్రముఖ పోస్టల్‌ ట్రేడ్‌ యూనియన్‌ నాయకులు వి.శ్రీధర్‌ బాబు, వాసిరెడ్డి శివాజీ, సిహెచ్‌ విద్యాసాగర్‌లు పాల్గొని ప్రసంగించారు.

వసతి గృహ నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-దుగ్గి రాల : మండల కేంద్రమైన దుగ్గిరాల దళితవాడలో ఉన్న సోషల్‌ వెల్ఫేర్‌ ఎస్సీ బాలికల నూతన వసతి గృహ నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి నారా లోకేష్‌ ఆదేశాల మేరకు సిఎస్‌ఆర్‌ నిధులైన మూడు కోట్ల 50 లక్షలతో నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, తెనాలి సబ్‌ కలెక్టర్‌ సంజన సిన్హా కూటమి నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్‌ డిఇ గుప్తా,సోషల్‌ వెల్ఫేర్‌ డిఈ రాము,ఏఈ నరేంద్ర,ఏఎస్‌ డబ్ల్యూ రామారావు, తాహసిల్దార్‌ ఐ.సునీత, ఎంపీడీవో ఏ.శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో కే జవహర్లాల్‌ నెహ్రూ,వార్డెన్‌ నిర్మల, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు,ఎంపీపీ షేక్‌ జబీన్‌,వైస్‌ ఎంపీపీ పసుపులేటి సాయి చైతన్య,మరీదు రాము, మండల తెదేపా అధ్యక్షురాలు కేసమనేని శ్రీ అనిత, కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్‌ నిర్మాణానికి శంకు స్థాపన

విశాలాంధ్ర-తాడేపల్లి : పెనుమాకలో రూ.3.50 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీసీ బాలుర వసతి గృహ నిర్మాణానికి బుధవారం ఏపీ మెడికల్‌ సర్వీసెస్‌ అండ్‌ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ డెవలప్‌మెంట్‌ కార్పొరేషన్‌ (ఏపీ ఎంఎస్‌ఐడీసీ) చైర్మన్‌, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌ చిల్లపల్లి శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ విద్యార్థుల కోసం ప్రభుత్వం 3.50 కోట్ల రూపాయలతో హాస్టల్‌ నిర్మాణం చేయడం మంచి పరిణామమని, కూటమి ప్రభుత్వంలో అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌ కళ్యాణ్‌ల ఆధ్వర్యంలో విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ మంగళగిరి నియోజకవర్గ అభివృధ్ధి పరుగులు పెట్టిస్తున్నారని, దేశంలోనే మొదటి స్థానంలో మంగళగిరి నిలపాలని, నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు వసతి సౌకర్యాలు ఎంతో కీలకమని, సామాజికంగా వెనుకబడిన విద్యార్థులు రాణించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, జనసేన నాయకులు జొన్న రాజేష్‌, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, గుంటూరు జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్‌రెడ్డి, టీడీపీ గ్రామ అధ్యక్షులు పాలెపు వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు, లోకేష్‌లకు రుణపడి ఉంటాం..

విశాలాంధ్ర-తాడేపల్లి : ఎన్నో ఏళ్లుగా తాము నివాసం ఉంటున్న పూరి గుడిసె కష్టాలు తీర్చిన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్‌కు జీవితాంతం రుణపడి ఉంటామని బాణావత్‌ పాములు నాయక్‌-సీతమ్మ నాయక్‌ దంపతులు అన్నారు. పెనుమాక గ్రామంలో గత ఏడాది జులై 1వ తేదీన జరిగిన ఫించన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారి నివాసానికి వెళ్లిన ఆయన పెంచిన రూ.4 వేల పెన్షన్‌ అందజేసి అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో పూరిల్లు కురిసి ఇబ్బంది పడుతున్నా మని, ప్రభుత్వం తరపున తమకు పక్కా నివాస గృహం నిర్మించాలని ఆ దంపతులు చంద్రబా బును వేడుకున్నారు. స్పందించిన ఆయన పక్కా గృహాన్ని వీలైనంత త్వరలోనే నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో జులై 10వ తేదీన ఇంటి నిర్మాణ పనులకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు శంకుస్థాపన చేశారు. సుమారు రూ.12 లక్షలతో గత నాలుగు నెలల క్రితమే పక్కా గృహ నిర్మాణాన్ని పూర్తి చేశారు. పక్కా గృహ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1.80 లక్షలు మంజూరు చేయగా స్థానిక టీడీపీ నాయకులు కొల్లి శేషుతో పాటు పార్టీ నాయకులు రూ.10.20 లక్షలతో పక్కా గృహ నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం ఏపీఎం ఎస్‌ఐడీసీ చైర్మన్‌ చిల్లపల్లి శ్రీనివాస రావు చేతుల మీదుగా నూతన గృహ నిర్మాణాన్ని ప్రారంభించారు. పాములు నాయక్‌ దంపతులు మాట్లాడుతూ చంద్రన్న ఇచ్చిన హామీ మేరకు స్థానిక నాయకుల సహకారంతో పక్కా గృహం నిర్మాణం పూర్తి చేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.

పేదల ద్రోహి జగన్‌: దేగల

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్రంలో పేద ప్రజల ద్రోహి ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డేనని ఆంధ్రప్రదేశ్‌ ఇండస్ట్రియల్‌ డెవలప్‌మెంట్‌ కార్పొరేషన్‌ (ఏపీ ఐడీసీ)చైర్మన్‌ దేగల ప్రభాకర్‌ విమర్శించారు. తొలి ఏడాదిలోనే 70శాతం హామీలు అమలు చేసిన ప్రభుత్వం తమ ప్రభుత్వమని పేర్కొన్నారు. ఈ మేరకు టీడీపీ అర్బన్‌ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో 10శాతం మాత్రమే హామీలు అమలు చేశారన్నారు. ఇచ్చిన హామీల్లో 10 శాతం మాత్రమే అమలు చేసిన గత వైసీపీ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్లు రుణ భారం ఈ రాష్ట్ర ప్రజలపై మోపిందని, ఏడాదికి సుమారు రూ.60 వేల కోట్లు వడ్డీ, అసలు చెల్లించాలని, దీనికి తోడు రూ.1.40 లక్షల కోట్లు బకాయిలు పెట్టి పోయారన్నారు. రాష్ట్ర ఖజానా దివాళా తీసి ఉన్న పరిస్థితుల్లో అధికారం చేపట్టిన చంద్రబాబు ప్రభుత్వం తన అనుభవం, ప్రతిష్ఠ, కఠోర కష్టంతో తొలి ఏడాదిలోనే 700లకు పైగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. ఈ స్థాయిలో గతంలో ఏ ప్రభుత్వం హామీలు అమలు చేయలేదన్నారు. నవరత్నాల్ని నవ మోసాలు చేసి పేదలకు వెన్నుపోటు పొడిచిన వ్యక్తి జగన్‌ రెడ్డి అని మండిపడ్డారు. అమ్మఒడికి రూ.13 వేలు ఇచ్చి...నాన్న బుడ్డిలో లక్ష రూపాయిలు కొట్టేశారని ఆరోపించారు. విషపూరిత మద్యం పోసి లక్షలాది మంది ఆరోగ్యాలు పాడుచేశారని, రాష్ట్ర నిధుల నుండి రైతు భరోసాకు రూ.12,500 ఇస్తానన్న హామీపై మాట తప్పి రూ.7,500లకే కోత కోశారని విమర్శించారు.

విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-వినుకొండ: విశ్రాంతి ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో బుధవారం సంఘ కార్యాలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కీ.శే. ఆవ్వారు రంగయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు అవ్వారు కోటేశ్వరరావు ధర్మపత్ని పద్మావతి కుమార్తె అవ్వారు లక్ష్మీ శైలజ ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ. గత 10ఏళ్లుగా విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా బుధవారం 87వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జి నాగేంద్రుడు, బిపిఎస్ సుందర్రావు, ఏ రామలింగేశ్వరరావు, పి నారాయణ రావు, వై వి సుబ్బయ్య శర్మ, రాఘవయ్య, ఆది రాము లు, ఎం.వి శర్మ, ఎస్ ఎస్ ఎన్ శాస్త్రి, జి వెంకటస్వామి, శంకర్రావు, దీక్షితులు, భోగ జయలక్ష్మి పాల్గొన్నారు.

14 నుంచి బస్‌పాస్‌లు ప్రారంభం

విశాలాంధ్ర-మాచర్ల : 2025-26 సంవత్సరానికి గాను విద్యార్థులకు బస్‌పాస్‌ల కౌంటర్‌ను ఈ నెల 14 నుంచి ప్రారంభించనున్నట్టు డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు చలామణిలో ఉన్న బస్‌పాస్‌ల రంగును మార్చేందుకు ఈ నెల 12, 13 తేదీలలో కౌంటర్‌ను మూసివేస్తున్నట్టు ఆయన వివరించారు. తిరిగి 14న యథావిధిగా కొత్త బస్‌పాసులు విద్యార్థులకు ఇవ్వనున్నట్టు ఆయన పేర్కొన్నారు. విషయాన్ని అందరూ గమనించాలని ఆయన కోరారు.

గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : ఏరువాక పౌర్ణమి సందర్భంగా 75 తాళ్ళూరు గ్రామ దేవత శ్రీదేశమ్మ తల్లికి బుధవారం శ్రీలలిత మహిళా కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని 75 తాళ్లూరులో కొలువై ఉన్న గ్రామ దేవత దేశమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. పాడి పంటలు చల్లంగా చూడమ్మా..మమ్ముల దీవించమ్మ అంటూ శ్రీదేశమ్మ తల్లికి పసుపు, కుంకుమ, పూలు, పండ్లు సమర్పించి చీరతో అలంకరించి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీలలిత సహస్రనామం, శ్రీ అన్నపూర్ణ స్తోత్రం, మణిద్వీప వర్ణన పారాయణ చేశారు. ఉమ్మడి పొంగలి చేసి మహా నివేదన, మహా హారతి సమర్పించారు.

వినుకొండను ఆధునిక పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: రాష్ట్రంలోనే వినుకొండను ఆధునిక పట్టణంగా, గ్రేటర్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. రోడ్లు, డ్రైయిన్లు, మంచినీటి సౌకర్యాలు, మైదానాలు, బస్‌షెల్టర్లు, కొండపై రామలింగేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి, ఘాట్‌రోడ్ నిర్మాణం, వ్యాయామ సదుపాయాలు అన్నింటిలో కనిపిస్తున్న పురోగతే అందుకు నిదర్శనమన్నారు. వినుకొండ జూనియర్ కళాశాల, ఎన్నెస్పీ మైదా నంలో వాకింగ్ ట్రాక్‌ల నిర్మాణ పను లకు ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. శివశక్తి ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో వినుకొండ పట్టణంలో 5 చోట్ల ఆధునిక బస్ షెల్టర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కారంపూడి రోడ్‌లో బస్ షెల్టర్ నిర్మాణానికి జీవీ శంకుస్థా పన చేశారు. అనంతరం మాట్లాడిన ఆయన యోగా, వ్యాయా మం ఆరోగ్యా నికి, ఆహ్లాదకరానికి చాలా అవసరమ న్నారు. అందుకోసమే వాకింగ్ ట్రాక్ నిర్మాణంతో పాటు ఓపెన్ జిమ్ ఆధునీ కరిస్తున్నామని తెలిపారు. గత తెదేపా పాలనలోనే ఈ వాకింగ్ ట్రాక్‌ను వేశామని, ఐదేళ్ల వైసీపీ పాలనలో కనీసం తట్టమట్టి పోయలేదని, వారి నిర్ల క్ష్యంతో ట్రాక్ మొత్తం దెబ్బతింద ని మండిపడ్డారు. వర్షాకాలం నేపథ్యంలో నాలాలు, మురుగు కాల్వలపై దృష్టి పెట్టామని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా పెద్ద డ్రైన్లను ప్రతి రహదారిలో నిర్మిస్తున్నామ న్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ సహకారంతో తాగునీటి పథకం కోసం రూ. 210 కోట్ల నిధులు తీసుకొచ్చామని, త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించిస్తామ న్నారు. డీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావు, మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటుసూ్న గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, ఆశ్రమం రోడ్డు, సి.యస్.ఆర్. కళ్యాణ మండపం వద్ద, అమరావతి ఐకాన్ అపార్ట్‌మెంట్, డోరు నెం.డి-506రు కాపురస్తులు షేక్ మహబూబ్ సుభాని గారి కుమారుడు షేక్ జాన్‌సైదా గారి యొక్క సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

నా క్లయింటు యీ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని డాక్యుమెంటు నెం.173/2006రు ద్వారా గుంటూరు సిటీ, ఏటి అగ్రహారం, మహబూబ్ నగర్ కాపురస్తులు షేక్ మహబూబ్ గారి భార్య షేక్ రషీదా బేగం గారి తరపున జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఏజంటు అయిన షేక్ మహబూబ్ సుభాని గారి భార్య షేక్ అబీదున్నీసా ద్వారా ది.16-01-2006 సంవత్సరమున కొనుగోలు చేసి సర్వ హక్కుభుక్తములతో అనుభవించు చున్నారు. అలాగే సదరు 173/2006 నకు లింకు డాక్యుమెంటు అయిన 637/1987 జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఒరిజినల్ దస్తావేజును ఒక కవరులో పెట్టుకొని ది.02-04-2025న గుంటూరు ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సు కోసం ఎదురు చూస్తున్న సమయంలో ఎప్పుడో చేజారి పడిపోయినది, తిరిగి ఎంత వెతికినను కనపడలేదు.

కావున సదరు డాక్యుమెంటు నెం.637/1987 ఎవరికైనా దొరికిన యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ తిరిగి ఇవ్వగలరు. కానీ సదరు డాక్యుమెంటును వినియోగించి ఏరకమయిన అన్యాక్రాంతములు చేసినచో అవి అన్నియూ నా క్లయింటును బైండు చేయజాలవు అనిన్నీ మరియు నా క్లయింటు తీసుకునే న్యాయపరమైన చర్యలకు బాధ్యులు అగుదురని యిందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

గుంటూరు డి, సల్లపాడు సబ్‌డి, యిలాకా గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరి టౌన్ సర్వే కానటువంటి నల్లపాడు గ్రామ డి.నెం.113/ఏరు, యు.3-62 శెంట్లు మింజుమలె చ.గ.288లు స్థలములో ఉత్తరము వైపు చ.గ.150లు తాలూకు పాత అసిస్‌మెంట్ నెం. 41966రు, కొత్త అసిస్‌మెంట్ నెం. 40132రు, పాత డోరు నెం. 26-32-51/3రు, కొత్త డోరు నెం.26-40-43/1రు గల పెంకుటిల్లు స్థలమునకు హద్దులు: తూర్పు: చివుకుల దుర్గాంబ గారి ఆస్థి హద్దు అ.27లు, దక్షిణం: షేక్ రషీదాబేగం గారి తాలూకు యిల్లు, స్థలము హద్దు అ.29లు, పడమర: కురుగంటి మణెమ్మ గారు సయ్యద్ ఖాశింకు విక్రయించిన స్థలము హద్దు అ.47లు, ఉత్తరం: మునిసిపల్ కార్పొరేషన్ వారి రోడ్డు హద్దు అ.29లు.

యీ హద్దుల మధ్య చ.గ.150లు లేక చ.మీ.125.41ర్లు స్థలము యిందులోని పెంకుటిల్లు, యీ యింటికి సంబంధించిన యావత్తు యీజ్‌మెంట్ హక్కులతో సహా.

నోరి శ్రీధర్, ఎం.ఎ., బి.యల్., 12-06-2025.
అడ్వకేట్ అండ్ నోటరి, డోరు నెం.33-25-33ఎ,
బెల్లపు శోభనాద్రి స్ట్రీట్, సూర్యారావుపేట, గుంటూరు - 2,
సెల్ : 9666396999, 9440320943

సంపన్నులు అభివృద్ధికి సహకరించాలి: ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఆర్థికంగా ఉన్నత స్థానాల్లో ఉన్న వారందరూ తమ సంపా దనతో ఎలాంటి ఆదరువు లేని పేదల్ని ఆదుకోవాలని, అప్పుడే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవే శపెట్టిన పీ-4కు సార్థకత చేకూరు తుందని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తి పాటి పుల్లారావు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, పదో తరగతి ఫలి తాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్తిపాటి బుధవారం నగదు బహుమతులు అందజేశారు. పట్టణంలోని పండరీపు రంలో కేజే హాస్పిటల్లో మాజీ ఎమ్మెల్యే, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ ఆధ్వర్యంలో ఒయాసిస్ వెల్ఫే ర్ ఆర్గనైజింగ్ సభ్యులు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్తిపాటి పుల్లారావు, మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచించే దాతలు పేదల జీవితాలపై కూడా దృష్టిపెట్టాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టిన పీ-4లో భాగస్వా ములై సమాజానికి మేలు చేయాలని సూచించారు. డబ్బు..పలుకుబడి ఉన్న వారు పేదల ఉన్నతికి పాటుపడితే, సమాజం త్వరితగతిన వృద్ధి చెందుతుం దని, తద్వారా వారు పరోక్షంగా రాష్ట్రాభివృద్ధికి పాటుపడినట్టేనని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో కారుమంచి శివరావు, కరణం విజయ లక్ష్మీ, మారెళ్ళ ఇందిరా, ఒయాసిస్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్యల్లో అగ్రస్థానంలో నిలిపిన జగన్: ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : తన పాల నలో రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని దేశం లోనే అగ్రస్థానంలో నిలబెట్టిన జగన్.. నేడు రైతులకు మేలు చేశానని గొప్పలు చెప్పడం సిగ్గుచేటని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు రైతులకు పంటల భీమా సొమ్ము ఎగ్గొట్టిన వ్యక్తి నేడు తన పాలన రైతులకు స్వర్ణయుగమని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. చిలకలూరిపేట మండలంలోని గంగన్న పాలెంలో ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి, రైతులతో కలిసి దుక్కిదున్ని ట్రాక్టర్ నడిపారు. అనంతరం గ్రామంలో రూ. 8లక్షల వ్యయంతో కొత్తగా వేసిన సీసీరోడ్లు, డ్రైన్లను ప్రారంభించి, స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. పొగాకు రైతుల పరామర్శ పేరుతో జగన్ రాజకీయ ప్రసంగాలు చేస్తూ..ప్రజల్ని రెచ్చగొట్టేందుకు ప్రయ త్నించాడని, పొలాల్లో ఆరబెట్టిన పొగాకు బేళ్లను జగన్ అనుచరులు పొడిపొడిగా తొక్కి నేలపాలు చేసి రైతులకు తీవ్ర నష్టం కలిగించారన్నారు. పోలవరం సహా అన్ని ప్రధాన ప్రాజెక్టుల నిర్వహ ణను గాలికి వదిలేసిన జగన్ తన పాల నలో రైతుల్ని ఎన్నో ఇబ్బందులు పెట్టా డని, ప్రాజెక్టుల గేట్లకు గ్రీజు కూడా పెట్టించకుండా వరదకు అవి కొట్టుకుపోయి ప్రజల ప్రాణాలు తీసిన వ్యక్తి నేడు తాను అంతా మంచి చేశానని చెప్పుకో వడం పచ్చి బూటకం కాదా అని నిలదీశారు.

దస్తావేజు పోయినది

గుంటూరు సిటీ, పాత గుంటూరు, బాలాజీనగర్ 6వ లైను, డోరు నెం.16-8-476రు కాపురస్తులు గల్లా రామయ్య గారి కుమారుడు గల్లా **నాగఆంజనేయులు** (సెల్: 99598 13546) అను నేను తెలియజేయునది ఏమనగా. గుంటూరు సిటీ, బుడంపాడు డి.నెం.309/బి2 నందలి 228 చదరపు గజముల ఆస్తి నా పేరిటకు ది.19-09-2016 న గుంటూరు ఎస్‌ఆర్‌ఓ నందు విక్రయ దస్తా వేజు నెం. 10153/2016గా రిజిష్టరు కాబడినది. కాగా సదరు ఒరిజినల్ దస్తావేజు నెం.10153/2016ను ది.02-06-2025న బుడంపాడు లోని స్థలము వద్దకు వచ్చి జిరాక్సు నిమిత్తం బుడంపాడు సెంటర్‌కు వెళ్ళుచుండగా మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎవరికైనా దొరికినచో పై చిరునామాలో తెలియజేయగలరు.

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P NO : 36/24, O.S. 49/16

భవిరిశెట్టి సూర్యనారాయణ - పిటీషనరు/D.H.R

వర్సెస్

చింతారెడ్డి మహేశ్వరరెడ్డి, తండ్రి రోశిరెడ్డి, పిల్లుట్ల రోడ్డు, పిడుగురాళ్ల - 522413.

- రెస్పాండెంట్/J.D.R

పై నెంబరులో పిటీషనరు తన తాకట్టు బాకీ రాబట్టుకొను నిమిత్తం పై నెంబరు లోని డిక్రీని బట్టి E.P షెడ్యూలు దాఖలా ఆస్తికి వేలం షరతులు నిర్ణయించమని OR.21 R66 C.P.C ప్రకారం దాఖలు చేసినందున రెస్పాండెంట్‌కి నోటీసు నిమిత్తం **ది. 24-6-2025న** వాయిదా అయి ఉన్నది. కావున సదరు తేదీన రెస్పాండెంట్ స్వయంగా లేదా తన అడ్వకేట్ ద్వారా **ఉదయం 10:30 గంటలకు** పై కోర్టులో హాజరై తన ఆక్షేపణలను తెలుపుకొనవలెను లేనియెడల అతని పరోక్షముందు తీర్మానించ బడును. కావున తెలియజేయడమైనది.

వాయిదా : 24-6-2025.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

యతిరాజు వెంకటేశ్వర్లు, న్యాయవాది
గురజాల-522415
సెల్ నెం. 7981373694.

మహారాజశ్రీ మాచర్ల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గారి కోర్టు

O.S 191/2021

బిట్వీన్,

కొనేరు ప్రవీణ్ కుమార్ - వాది

మరియు

బట్లగుంట వెంకట్రావమ్మ పగైర - (ప్రతివాదులు)

ప్రతివాదులు 1 నుండి 4

1. బట్లగుంట వెంకట్రావమ్మ, భర్త బాపనయ్య
2. బట్లగుంట భవాని, భర్త మల్లికార్జున
3. బట్లగుంట మంజు భార్గవి, తండ్రి మల్లికార్జున
4. బట్లగుంట షణ్ముఖశివ వెంకటేష్, తండ్రి మల్లికార్జున.

3,4 ప్రతివాదులు మైనర్లు అయినందున తల్లి/ గార్డియన్ **బట్లగుంట భవాని.**

అందరూ D.NO. : 1-39 పాలువాయి గేటు, రెంటచింతల మండలం, పల్నాడు జిల్లా.

పై దావా నందు ప్రతివాదులు అయిన మీరు **ది. 1-7-2025న** స్వయము గాను లేదా అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయి, మీ ఆక్షేపణలు తెలియజేయని ఎడల మీ పరోక్షము నందు శ్రీ కోర్టు వారు పై దావాను మరియు అందులో దాఖలు కాబడిన పిటిషన్లు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా : 1-7-2025.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

గట్ల సత్యనారాయణరెడ్డి
వాది తరపు న్యాయవాది, మాచర్ల - 522426.

మహారాజశ్రీ మాచర్ల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గారి కోర్టు

E.P 51/2023, O.S 188/2019.

బిట్వీన్,

బేతంశెట్టి సత్యనారాయణ - డి.హెచ్.ఆర్

మరియు

గొబ్బూరి రామాంజనేయులు - జె.డి.ఆర్

జె.డి.ఆర్: గొబ్బూరి రామాంజనేయులు, తండ్రి పున్నయ్య, R/O. జమ్మలమడక గ్రామం, మాచర్ల మండలం, పల్నాడు జిల్లా.

పై **E.P** నందు **OR.21, R.22 C.P.C** నోటీసుకు గాను జె.డి.ఆర్ అయిన నీవు **30-6-2025న** స్వయంగా ను లేదా అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి **OR.21, R.22 C.P.C** కు నీకు గల ఆక్షేపణలు తెలియజేయని ఎడల, నీ పరోక్షమందు శ్రీ కోర్టువారు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా : 30-6-2025

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

గట్ల సత్యనారాయణరెడ్డి
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది
మాచర్ల - 522426.

వీధి వ్యాపారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నగరంలోని వీధి వ్యాపారుల సంక్షేమానికి నగరపాలక సంస్థ కట్టుబడి ఉందని, వెండింగ్ కమిటి ద్వారా త్వరలో నగరంలో స్ట్రీట్ వెండింగ్ జోన్ల గుర్తింపు జరుగుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. నగర కమిషనర్ ఛైర్మన్‌గా స్ట్రీట్ వెండింగ్ కమిటి ప్రత్యేక సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వెండింగ్ కమిటీ గురువారం నుంచి నగరంలో వీధి వ్యాపారుల కోసం గ్రీన్, ఎల్లో, రెడ్ జోన్ల ఏర్పాటుకు పరిశీలిస్తారన్నారు. ఇప్పటికే సచివాలయ కార్యదర్శుల ద్వారా వీధి వ్యాపారుల సమగ్ర సర్వే జరుగుతుందని, వారం రోజుల్లో జోన్ల ఏర్పాట్లపై కమిటీ సూచనల మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు. వెండింగ్ కమిటీలో వీధి వ్యాపారులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఉన్నారని, అందరికి ఆమోదయోగ్యంగా ప్రాంతాలను జోన్లగా ఏర్పాటు చేస్తామన్నారు. వెండింగ్ జోన్లకు అవసరమైన ప్రాంతాలలో అంగీకారం తెలిపిన ప్రైవేట్ స్థలాలను కూడా అద్దె ప్రాతిపదికన తీసుకుంటామన్నారు. డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, సిటీ ప్లానర్ రాంబాబు, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సీఎంఓహెచ్ డాక్టర్ అమృతం, పీఓ రామారావు, వెండింగ్ కమిటి సభ్యులు, కార్పొరేటర్లు బొద్దులూరి స్మిత పద్మజ, ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి పాల్గొన్నారు.

ఆక్రమణలతో కుశించుకుపోతున్న ఏనుగుపాలెం రోడ్డు

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక ఏనుగుపాలెం రోడ్డు, రైల్వే గేట్ అవతల, ఇవతల వైపు ఆక్రమణదా రులు చొచ్చుకురావడంతో రోడ్డు మూసుకుపోతూ ప్రజలకు వాహనదారులకు ఇబ్బందిగా మారింది. అధికారులు జాతీయ రహదారులపై దృష్టి పెడుతున్నారే గాని ఈ రోడ్డు వైపు కన్నెత్తైనా చూడటం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. కాగా అద్దంకి వైపు ఒంగోలు, తిరుపతి అప్పై, ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఆర్టీసీ బస్సులు, కార్లు, తదితర ప్రైవేటు వాహనాలన్నీ ఈ రోడ్డు నుంచే వెళుతుంటాయి. రైల్వే గేట్ సమీపంలోనే వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డు ఉంది. వినుకొండ, నూజెండ్ల, శావల్యాపురం మండలాల రైతాంగం తాము పండించిన ధాన్యం తదితర పంటలను ట్రాక్టర్లు తదితర వాహనాలపై మార్కెట్ యార్డుకు తీసుకు వెళుతుంటారు. ఈ క్రమంలో రైతులు కూడా పలు ఇబ్బందులు పడుతున్నట్లు వాపోయారు. అద్దంకికి వినుకొండ నుంచి సుమారు 30 కిలోమీటర్లు

దగ్గర దారి కావడంతో పెద్ద ఎత్తున వాహనాలన్నీ ఇటే వెళుతుంటాయి. వినుకొండ పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్డు నందు గల ఆర్ అండ్ బి రహదారి మార్జిన్ను దర్జాగా ఆక్రమిస్తున్నారు. రహదారిని ఆక్రమించి రేకుల షెడ్ నిర్మించిన పట్టించుకునే వారే కరువయ్యారు. ఈ రోడ్డు తమ పరిధి కాదంటూ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం

ప్రజలు, వాహనదారుల ఇబ్బందులు
అధికారులు స్పందించాలని విన్నపం

లేకపోవడం తో ఆక్రమణలకు అడ్డుచెప్పేవారు లేరు. దీంతో రహదారి ఇరు వైపులా ఆక్రమణలతో కుచించుకుపోయింది. విశాలంగా ఉండే రహదారులు ప్రస్తుతం ఇరుకు రోడ్లుగా మారిపోయాయి. భూముల విలువ అమాంతం పెరిగిపోవడంతో ఎక్కడ ఖాళీ స్థలం కనిపించినా పాగా వేసేస్తున్నారు. రోడ్డు ఇరుకుగా ఉండటంతో పెద్ద వాహనాలు ఎదురెదురుగా వస్తే తప్పుకునే అవకాశం లేక ప్రమాదాలకు గురవుతున్నాయి. వాహనదారులు, ప్రయాణికులు సైతం ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణలను తొలగించి రోడ్లను విశాలపరచాలని ప్రజలు కోరుతున్నారు.

నేర రహిత ఆంధ్రప్రదేశ్‌ను సాధిద్దాం: మేడా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నేర రహిత ఆంధ్రప్రదేశ్‌ను సాధిద్దామని, అందుకు ప్రతి ఒక్కరూ కదలి రావాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ (ఆర్పీసీ)వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. భారతదేశంలోనే అత్యంత విలువైన విద్యార్హత గల యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ)పరీక్షల్లో ఉత్తీర్ణులై ఐఏఎస్, ఐపీఎస్ వంటి అత్యున్నత గల హోదాలను సాధించి ప్రజలకు, సమాజానికి సేవలు చేయకుండా రాజకీయ అధికారులకు, అవినీతి సంపదకు బానిసలుగా మారిపోవటం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. ఐఏఎస్, ఐపీఎస్ హోదాలు భారతదేశంలోనే అతి విలువైన, గౌరవ ప్రధమైనవి అని, అవినీతి సంపదకు, కొన్ని సొంత బలహీనతలకు బానిసలుగా మారి ఆ గౌరవ హోదాలకు మకిలి పట్టిస్తున్నారన్నారు. వారు తలుచుకుంటే నిజాయితీతో పాటుగా మంచి ప్రభుత్వ జీతం, ఇతర సౌకర్యాలు, నిత్యం అధికారికంగా అందుబాటులో ఉంటాయి. వందలు, వేల కోట్ల అవినీతి సంపదకు వ్యసన పరులుగా మారి అధికార రాజకీయ పక్షాలకు అధికార దుర్వినియోగంతో ఊడిగం చేస్తున్నారని, ఎంతో లక్ష్య సాధనతో ఉన్నత చదువులు చదివి ఐఏఎస్, ఐపీఎస్ ఉద్యోగాలు సాధించుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాల్సిన ఉన్నతాధికారులు కాలక్రమంగా రాజకీయ నేతలు, పాలకులకు బానిసలుగా మారి వారి అవినీతి కుంభకోణాల్లో భాగస్వాములుగా మారుతున్నారని విమర్శించారు.

ఉమామహేశ్వరి బాధ్యతలు

విశాలాంధ్ర-పొన్నూరు : ప్రాజెక్ట్ ఐసీడీఎస్ అధికారిణిగా సిహెచ్ ఉమామహేశ్వరి బుధ వారం కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. నరసరావుపేట ప్రాజెక్టులో పనిచేస్తూ బదిలీపై పొన్నూరు వచ్చినట్లు ఆమె మీడియాకు తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సీడీపీఓ ఉమామహేశ్వరిని సిబ్బందితో పాటు పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు అభినందించారు.

రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం

విశాలాంధ్ర-తాడికొండ : రెండో విడత ల్యాండ్ పూలింగ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని ఆంధ్ర రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు అన్నారు. నిడుముక్కల గ్రామంలోని తన స్వగృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి ఏడాది పూర్తయిందని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు నేటికీ అమలు కాలేదని విమర్శించారు. రాజధాని నిర్మాణానికి 29 గ్రామాల రైతులు భూములు ఇచ్చారని నేటికీ అవి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. రాజధాని నిర్మాణం పూర్తికాకుండానే మరోసారి భూములు తీసుకునేందుకు ప్రభుత్వం ముందుకొచ్చిందన్నారు. అసలు భూములు ఏ మండలాల్లో తీసుకుంటారు, ఏ గ్రామాలలో తీసుకుంటారు అనే దానిపై స్పష్టత లేదన్నారు. ఒకసారి మంగళగిరి, తాడికొండ మరోసారి తుళ్లూరు, అమరావతి ఇంకోసారి పెదకూరపాడు అంటూ రైతులను గందరగోళానికి గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ల్యాండ్ పూలింగ్ విషయమై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. ఒకవేళ ప్రభుత్వం మారితే రైతుల పరిస్థితి ఏమిటంటే నిలదీశారు. రైతులకు అలవికాని హామీలు ఇచ్చి మోసం చేయొద్దని హితవుపలికారు. ఆంధ్ర రాష్ట్ర సమితి రైతులకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

మహిళా బాధితులకు అండగా నిలవాలి: సజ్జల

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మహిళల సమస్యల పరిష్కారం కోసం వైసీపీ నిరంతరం పోరాటాలు చేస్తుందని, ఆ దిశగా మహిళా విభాగం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి బాధితులకు అండగా నిలవాలని ఆ పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా గుంటూరుకు చెందిన బుల్లా మేరీ కుమారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె సజ్జలను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో

మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. మహిళలు, చిన్నారులు విద్యార్థినీలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయని, ఇలాంటి ఘటనలపై పోరాటాల ఉధృతం చేసి బాధిత మహిళలకు అండగా నిలవాలని సూచించారు. అదేవిధంగా వైసీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, గుంటూరు పార్లమెంట్ పరిశీలకులు పోతిన మహేష్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరదు కళ్యాణి, గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీమంత్రి అంబటి రాంబాబు, నగర అధ్యక్షురాలు షేక్.నూరి ఫాతిమాను మేరీ కుమారి కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో కష్టపడిన వారికి తప్పనిసరిగా ప్రాధాన్యత ఉంటుందని ఈ సందర్భంగా వైసీపీ నేతలు తెలిపారు. మేరి కుమారి మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకం మేరకు రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తా నన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తనపై ఉంచిన నమ్మకం మేరకు క్రమ శిక్షణతో పని చేస్తానని ఆమె పేర్కొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్రంలో కౌలుదారులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అన్నదాత సుఖీభవ పథకంలో రూ.20 వేలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని రాష్ట్ర కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు అన్నారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళగిరి ఆటో నగర్‌లో గల సీసీఎల్ఏ కార్యాలయం వద్ద, వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా చేసి అనంతరం ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేశారు. సీసీఎల్ఏ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో రైతులు మెడలకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న విధానాన్ని కౌలు రైతులు చూపించారు. ఆల్ఫా హోటల్ సెంటర్‌లో కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో సభ జరిగింది. ఈ సభకు కృష్ణా జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి పి.రంగారావు అధ్యక్షత వహించారు. హరిబాబు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ కౌలు రైతుల మీదే ఆధారపడి వ్యవసాయం సాగు అవుతుందని అన్నారు. 70 శాతం భూములు కౌలు రైతులే సాగు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ద్వారా ఎటువంటి సబ్సిడీలు లేక విత్తనాలకు ఎరువులకు పురుగు మందులకు అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి వారే పెట్టుబడులు పెట్టి పంటలు పండిస్తున్నారని అన్నారు. అలాంటి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకుండా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ పెద్ద రైతులు అంతా వ్యవసాయం చేయకుండా వ్యాపారం చేసుకుంటున్నారని అన్నారు. వారి భూములను కౌలుకు తీసుకొని వ్యవసాయ కార్మికులు వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, టి.గోపాల్, ఎం.రామాంజనేయులు, బాల రంగారావు, సీతారెడ్డి, నాగమల్లేశ్వరరావు, పాశం రామారావు, బి.కోటేశ్వరి, పీవీ ఆంజనేయులు, పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు

ఆర్.ఓ.సి.నెం.946/2025/ఇ1 తేది: 11-06-2025

నిట్ నెం.15/జి.టి.ఓ/2025-26

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ - సాధారణ నిధుల క్రింద ఈ దిగువ ఉదహరించిన పనులకుగాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు పిలువబడినది.

మొత్తము పనులు - 07	అంచనా వ్యయము రూ.61.70 లక్షలు
పని నెం. 01 నుండి 07 వరకు	
1. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభ తేదీ	: ది.12-06-2025 ఉదయము గం.11.00ని.ల నుండి
2. టెండర్లు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన చివరి తేదీ	: ది.16-06-2025 ఉదయము గం.11.00ని.ల వరకు
3. ప్రైస్ బిడ్ తెరుచు తేదీ	: ది.16-06-2025 మధ్యాహ్నము గం.02.00ని.లకు

మిగతా వివరములకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ http://www.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.

సం/- కమిషనరు, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

CHANGE OF NAME

I, **NOORA** (Old Name), W/o. **SHAIK ABDUL HAFEEZ**, Resident of Door No: 58-2-429, Zakir Hussain Nagar, 3rd Line, Old Guntur, Guntur, Guntur District - 522001, Andhra Pradesh. I have changed my name as **SHAIK NOORUNNISA** (New Name) W/o. **SHAIK ABDUL HAFEEZ**. Hereafter my name is known as **SHAIK NOORUNNISA** (New Name) W/o. **SHAIK ABDUL HAFEEZ**.

CHANGE OF NAME

I, **ABDUL HAFEEZ** (Old Name), S/o. **SHAIK MAHABOOB BASHA**, Resident of Door No: 58-2-429, Zakir Hussain Nagar, 3rd Line, Old Guntur, Guntur, Guntur District - 522001, Andhra Pradesh. I have changed my name as **SHAIK ABDUL HAFEEZ** (New Name) S/o. **SHAIK MAHABOOB BASHA**. Hereafter my name is known as **SHAIK ABDUL HAFEEZ** (New Name) S/o. **SHAIK MAHABOOB BASHA**.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన తెనాలి వాస్తవ్యులైన ఇక్కుర్తి చిన కృష్ణారెడ్డి గారి కుమారుడు యుగంధర్ రెడ్డి గారి వలన లభించిన సమాచారము మేరకు అందరికీ తెలియజేయునది ఏమనగా, గుంటూరు లోని శారదాకాలనీ వాస్తవ్యురాలు ఇన్నమూరి అనిల్ కుమార్ గారి భార్య ఉషారాణి నాక్లయింటుకు చెందిన వేజెండ్ల గ్రామంలోని షాపును 2018 నుండి 2023 వరకు నెలకు రూ.8,000/-లు అద్దెకు తీసుకొని ప్రతినెల 5వ తారీకు లోపు అద్దె చెల్లించేలాగున, మూడు నెలలు చెల్లించనియెడల లీజ్‌రద్దు అగునని ఒప్పుకొని ది.10-10-2018న నాక్లయింటుకు పిటీషనరు లీజు అగ్రిమెంటు నెం.3334/2018గా నాక్లయింటుకు వ్రాసి ఇచ్చి, అద్దె సకాలంలో చెలించకుండా కాలయాపన చేయుచున్నారనియు, ఈరోజు దాకా మీరు నాక్లయింటుకు రూ.1,80,000/- అద్దె బకాయిలు వున్నారనియు లీజు షరతులమేరకు లీజు అగ్రిమెంటు ఎప్పుడో రద్దు అయినదనియు మీకు నాక్లయింటు ఎన్నిసార్లు లీగల్ నోటీసులు పంపిననూ ముట్టక నాక్లయింటు అనుమతి లేకుండా షాపు ఖాళీచేసియున్నారనియు.కావున నాక్లయింటు ది.12-06-2025న షాపును మధ్యవర్తుల సమక్షంలో స్వాధీన పరచుకొను చున్నారనియు అందుకు మీకు అభ్యంతరములు ఉన్నయెడల చట్టప్రకారం అద్దె బకాయిలు చెల్లించవలయునని తెలియజేయడమైనది.

షెడ్యూలు: గుంటూరు డి॥, చేబ్రోలు సబ్.డి॥, వేజెండ్ల గ్రామ పంచాయితీ, డి.నెం.465లో డోర్.నెం.9-1 అందలి 87గజాల స్థలము నందుగల షాపు నెం.4కు **హద్దులు. తూర్పు:** కిక్కురి యుగంధర్ రెడ్డి షాపు నెం.5, **దక్షిణం:** బ్రహ్మంగారి మఠం, **పడమర:** షాపు నెం.3, **ఉత్తరం:** రోడ్డు.

కె. గోపాలకృష్ణ, అడ్వకేట్,
6/18, బ్రాడీపేట, గుంటూరు-2. సెల్ : 9885450193

సీపీఐ టౌన్ కార్యదర్శిగా బాబురావు



విశాలాంధ్ర-మాచర్ల : సీపీఐ మాచర్ల టౌన్ కార్యదర్శిగా పట్టణా నికి చెందిన మిద్దెపోగు బాబురా వును నియమించినట్లు ఆ పార్టీ ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి తెలిపారు. స్థానిక సీపీఐ కొమెరా వీరాస్వామి భవన్‌లో జరిగిన పట్టణ మహా సభలో బాబురావును ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా సహాయ కార్యదర్శిగా కొణపర్తి బ్రహ్మచారి, కమిటీ సభ్యులుగా నర్రా రంగ స్వామి, ఎనగంటి చిన్న రామయోగి, కుందుర్తి వీర బ్రహ్మచారి, ఆకుల అమరయ్య, గుత్తికొండ సాంబశివ రావు, మంజుల లక్ష్మయ్య, కందుకూరి కిరణ్, వడ్లమాను కోటేశ్వరరావును నియమించినట్లు తెలిపారు. అనంతరం టౌన్ కార్యదర్శి మిద్దె పోగు బాబురావు మాట్లాడుతూ తన నియామకానికి బలపరిచిన కమిటీ సభ్యులకు, పార్టీ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

వసతిగృహాలకు శంకుస్థాపనలు

విశాలాంధ్ర-మంగళగిరి : కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న శుభవేళ... మంగళగిరి నియోజకవర్గంలో ముచ్చటగా మూడు వసతి గృహాల నిర్మాణానికి బుధవారం ఉదయం భూమి పూజ జరిగింది. రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గంలో ఆయన స్ఫూర్తితో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్) కింద రూ.11.50 కోట్ల నిధులు సమకూరడం విశేషం. ఈ మేరకు మంగళగిరి గణపతినగర్‌లో నంబూరు వీవీఐటీ చారిటబుల్ ట్రస్టు రూ.4.50 కోట్ల సీఎస్ఆర్ నిధులతో సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ భవన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి శాస్త్రోక్తంగా భూమిపూజ చేశారు. టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ కుప్పం రాజశేఖర్, వీవీఐటీ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ మహాసభలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు : బెల్లంకొండ మండల పరిధిలోని మన్యం సుల్తాన్ పాలెం రామాంజనేయ పురంలో సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. సీపీఐ కార్యవర్గ సభ్యులు భైరాపట్నం రామకృష్ణ, నియోజవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాస రావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ మూడోసారి అధికారంలోకి వచ్చి పేద, బడుగు, బలహీన వర్గాల, కార్మిక, కర్షక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని మండిపడ్డారు. దేశ సంపదను తన మిత్రులైన అంబానీ గుజరాత్ పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని పేర్కొన్నారు. యువతకు రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని నిరుద్యోగ యువతను నరేంద్ర మోదీ మోసం చేశారని ఆయన మండిపడ్డారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కార్పొరేట్ పెట్టుబడిదారులకు దాసోహం అనేలా కార్మిక చట్టాలలో మార్పు చేయడానికి చూస్తుందని, వాటిని కార్మిక సంఘాలన్నీ మరో విప్లవాత్మకమైన పోరాటానికి సిద్ధమై ప్రతిఘటించాలని కోరారు. రైతులకు గిటుబాటు ధరలు కల్పించకుండ రైతుల నడ్డి విరుస్తున్నారని ఆయన విమర్శించారు. రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదని ఆయన ఆరోపించారు. నరేంద్ర మోదీ నియంతృత్వ విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్‌ల పేరుతో అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల ప్రజలను నట్టేట ముంచిందని మండిపడ్డారు. తక్షణమే సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీలు అధికారంలోకి వస్తేనే మోదీ నియంతృత్వ విధానాలకు సమాధి పలికినట్లు అవుతుందని రామకృష్ణ, శ్రీనివాసరావు ఆరోపించారు. రాష్ట్ర మహాసభలు ఆగస్టు 23, 24, 25 తేదీలలో ఒంగోలు నగరంలో జరగబోతున్నాయని, దేశంలోని అన్ని రాష్ట్రాల మహాసభలు పూర్తి అయిన తర్వాత సెప్టెంబర్ నెలలో చండీఘర్‌లో జాతీయ మహాసభలు జరగబోతున్నాయని వెల్లడించారు. సీపీఐ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ మహాసభలు జరుపుకోవడం ప్రాధాన్యత సంతరించుకుందని అన్నారు. పార్టీని ఈ సమావేశంలో బెల్లంకొండ మండలం సీపీఐ కార్యదర్శి పి.వెంకట్రావు, ఎస్‌కే కరిముల్లా, రామాంజనేయపురం సీపీఐ శాఖ కార్యదర్శి శ్రీనివాసరావు, కుంభ వెంకట్రావు, రాజేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎనిమిది గంటల పనిదినాలు కొనసాగించాలి

కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రోజుకు పది గంటల పనిదినాలు పెంపుదలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే విరమించుకుని ఎనిమిది గంటల పనిదినాలు కొనసాగించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. పనిదినాన్ని రోజుకు 8 గంటల నుంచి 10 గంటలకు పెంచడాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక మున్సిపల్ 1వ శానిటరీ డివిజన్ వద్ద యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కోట మాల్యాద్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల సవరణ బిల్లు 2025 కింద పనిగంటల పెంపు నిర్ణయాన్ని రాష్ట్ర మంత్రివర్గం తీసుకోవడాన్ని ఏఐటీయూసీ వ్యతిరేకిస్తుందని అన్నారు. అలాగే పరిశ్రమల చట్టం 1948ను సవరణ చేసి అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న 8 గంటలను 10 గంటలుగా మార్చడం అంటే కార్మికులను, కార్మిక పోరాటాలను అవమానించడమేనని అన్నారు. మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించి పెద్ద కార్మికుడనని కార్మిక సమస్యలు పరిష్కరించామని చెప్పే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ఆలోచన చేయడం నరేంద్ర మోదీ అడుగులకు మడుగులొత్తడమేనని అన్నారు. ఈ సవరణ ద్వారా కార్మికులను మోసగించడమేనని అన్నారు. ఇప్పటికే కేంద్రంలో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించడం ద్వారా కార్మికులు అనేక హక్కులను కోల్పోయారని అన్నారు. వెంటనే కేంద్రంలో తెచ్చిన 4 లేబర్ కోడ్‌లను కేంద్రం వెంటనే రద్దు చేయాలని, రోజుకు పని గంటలను 10 గంటలుగా పెంపుదలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే విరమించుకోవాలని, లేనిపక్షంలో పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బుజ్జి, యేసురత్నం, మరియమ్మ, నాగేంద్ర, రూతు, కామాక్షి, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత భవనం పునఃప్రారంభం

విశాలాంధ్ర-తెనాలి : కొత్తపేటలో నూతన హంగులతో ఆధునీకరించిన మహిళా సాధికారత భవనాన్ని బుధవారం మంత్రి నాదెండ్ల మనోహర్ పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సంక్షేమం, సాధికారతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ భవనం మహిళలకు మెరుగైన సేవలందించడంలో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏరువాకలో పాల్గొన్న వేమారెడ్డి

విశాలాంధ్ర-తాడేపల్లి : రైల్వే గేటు వద్ద ఉన్న వినాయక గుడిలో బుధవారం ఏరువాక పౌర్ణమి సందర్భంగా వైసీపీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దొంతిరెడ్డి వేమారెడ్డి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి రైతులు వెన్ను ముక అని, ఈ ఏడాది పంటలు సమృద్ధిగా పండి.. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు.

ప్రైవేటు వైద్యశాలల ఏర్పాటు హర్షణీయం

విశాలాంధ్ర-సత్తెనపల్లి : పేదలకు అందుబాటులో ప్రయివేటు వైద్యశాలలు ఏర్పాటు చేయటం హర్షణీయమని స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి పట్టణం గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన రైల్వేస్టేషన్ రోడ్డులో నూతనంగా నిర్మించిన ఆరోగ్య హెల్త్ కేర్ హాస్పిటల్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ బండ్లమూడి హరిచందన, గాడిపర్తి శ్రీనివాసరావు, లిల్లీ రోజ్ రాణి, వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా నియోజకవర్గ, పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్ముకుంటున్న నారాయణ పాఠశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యశ్వంత్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఏఐఎస్ఎఫ్ గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో గుంటూరు నగరం అమరావతి రోడ్‌లో ఉన్న నారాయణ స్కూల్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక అమరావతి రోడ్ నారాయణ ప్రైవేట్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమంగా పాఠ్య పుస్తకాలు వేల రూపాయలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటూ అధిక ఫీజుల దోపిడీలకు పాల్పడుతున్నా నారాయణ పాఠశాల యాజమాన్యంపై విద్యాశాఖ అధికారులు స్పందించి తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గండు శివ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నారాయణ, చైతన్య స్కూల్లో జరుగుతున్న అక్రమ అడ్మిషన్లు, ఫీజుల దోపిడీలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ముందస్తు అడ్మిషన్ల పేరుతో కళాశాల యాజమాన్యాలు తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి కల్లబొల్లి మాటలు చెప్పి అడ్మిషన్లు చేసే ప్రయత్నం చేస్తున్నారని, అటువంటి వారిపై విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. తక్కువ ధరలో దొరికే విద్యార్థుల పుస్తకాలను వారి కళాశాల పేరును ముద్రించి అధిక ధరలకు విక్రయిస్తున్నారని అన్నారు. విద్యాశాఖ అధికారులు స్పందించి పేద విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని లేనిపక్షంలో పెద్దఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలకి సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి ప్రణీత్, ప్రత్తిపాడు నియోజకవర్గ కార్యదర్శి అమర్నాథ్, నగర సహాయ కార్యదర్శి వెంకట్, నగర నాయకులు అజయ్, భాస్కర్, చందు, సాయి గణేష్, సాయి, టి.అజయ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

విశాలాంధ్ర దినపత్రికకు కృష్ణాజిల్లాలో దిగువ పేర్కొన్న మండలాల్లో పనిచేయుటకు విలేకరులు కావలెను

ఇంటర్మీడియట్ చదివి తెలుగు భాషా పరిజ్ఞానం కలిగి సామాజిక, రాజకీయ అంశాలపై అవగాహన ఉన్న అభ్యర్థులు అర్హులు

పనిచేయవలసిన మండలాలు :
మచిలీపట్నం టౌన్, బాపులపాడు, కోడూరు, గూడూరు, నాగాయలంక, నందివాడ, తోట్లవల్లూరు, ఉంగుటూరు, హనుమాన్ జంక్షన్

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ : 8074662146, 9490338489

గమనిక : ఆయా ప్రదేశాలల్లో స్థానికులై ఉండాలి

విశాలాంధ్ర జిల్లా కార్యాలయం
ఈడేపల్లి, ఆంజనేయస్వామి గుడి ఎదుట, మచిలీపట్నం

ఏఐ ఆధారిత టెక్ క్యాంపైన్ నిర్వహిస్తున్న ఆశీర్వాద్ మసాలా

విశాలాంధ్ర-విజయవాడ:- ఆంధ్రప్రదేశ్, తెలంగాణాల్లో ఐటీసీ ఆశీర్వాద్ మసాలాలకు బ్రాండ్ అంబాసిడర్ గా నేచురల్ స్టార్ నాని ఎంపికైన తరువాత, బ్రాండ్ ఇప్పుడు ఆధునిక టెక్నాలజీ, సినిమాటిక్ మాయాజాలం, వినియోగదారులు పాల్గొనడాన్ని ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా ఒక చోట చేర్చే ఆకర్షణీయమైన డిజిటల్ అనుభవాన్ని అందిస్తోందని తెలిపారు. ఈ విలక్షణమైన ఏఐ మద్దతు గల అనుభవం, వాట్సాప్ బాట్ ద్వారా నెరవేర్చబడిందని, తెలుగు సినిమా నేచురల్ స్టార్ నానితో పాటు తమను తాము ప్రదర్శించుకునే వ్యక్తిగత మూవీ పోస్టర్స్ ను సృష్టించడం ద్వారా ప్రాచుర్యంలోకి అడుగు పెట్టవలసిందిగా వినియోగదారులను ఆహ్వానిస్తోందన్నారు. ఇప్పుడు లైవ్ లో ఉన్న ఇంటరాక్టివ్ కాంపైన్, రోజువారీ సూపర్ స్టార్, గృహిణిని తమ సొంత బ్లాక్ బస్టర్ క్షణంలో నానీ యొక్క తోటి స్టార్ గా మార్చడం ద్వారా వారిని సంబరం చేయడానికి రూపొందించబడిందన్నారు. ఈ వినూత్నమైన డిజిటల్ విస్తరణ కాంపైన్ ,'దమ్ము మీదే, స్టార్ మీరే" పై ఇతివృత్తం రూపొందించబడిందన్నారు. బ్రాండ్ ఇప్పుడు తమ వినియోగదారుల పై దృష్టి కేంద్రీకరించింది, తమ సొంత వ్యక్తిగత మూవీ పోస్టర్ లో నానీతో సహ నటుడుగా మారే అవకాశాన్ని వారికి ఇస్తోందన్నారు. ఉపయోగించడానికి సులభమైన ఏఐ మద్దతు గల వాట్సాప్ బాట్ ద్వారా, ప్రణయం, హాస్యం, థ్రిల్లర్, మరియు యాక్షన్ వంటి ప్రసిద్ధి చెందిన శైలుల ద్వారా అనుగుణమైన మూవీ పోస్టర్లను వినియోగదారులు తయారు చేయవచ్చు అని, సినిమా స్టైల్ మాయాజాలాన్ని ప్రతి కుటుంబంలోకి తీసుకురావచ్చు అన్నారు. ఆశీర్వాద్ చిల్లీ పౌడర్ ప్యాక్స్ వెనక ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయడం, లేదా ఆశీర్వాద్ మసాలా వారి అధికారిక తెలుగు సోషల్ హ్యాండిల్స్ పై బయోలో లింక్ ను క్లిక్ చేయడం ద్వారా బాట్ లోకి వచ్చిన తరువాత, యూజర్లు తమకు ఇష్టమైన భాషను ఎంచుకోవచ్చు అని, శైలి, కార్యక్టర్ సెట్టింగ్ ని తమ పోస్టర్ కోసం ఎంచుకోవచ్చు అన్నారు. సెల్ఫీ భాగస్వామ్యం చేయండి, నేచురల్ స్టార్ నానీతో తమను ప్రదర్శించుకునే వ్యక్తిగత పోస్టర్ తో తమను చూసుకోవచ్చు అని చెప్పారు.

యోగా ఆక్యుప్రెషర్, ఆయుర్వేదలతో అంతర పంచభూత అవయవాల పనితీరు సమస్థితి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : మనుషులలో వచ్చే సమస్యలు విరిగినవి,తెగినవి మరియు కుళ్ళినవి తప్ప మిగతా సమస్యలు ప్రాణ శక్తి తగ్గి,తత్వాలలో వచ్చే మార్పులు మరియు అంతర పంచభూత అవయవాల పనితీరు మార్పుల వల్ల వస్తున్నాయని యోగశక్తి సాధన సమితి వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ మాకాల సత్యనారాయణ తెలిపారు.బుధవారం గవర్నమెంట్ ఆయుర్వేద హాస్పటల్ ఆవరణలో సూపరెంట్ డాక్టర్ పి కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ ఫిట్నెస్ మంత్ర గురించి వివరిస్తూ మానవులలో వచ్చే ఎక్కువ అనారోగ్యాలు అంతర పంచభూత అవయవాలలో వచ్చే మార్పులే కారణమని వాటిని నాడీ శోధనతో తెలుసుకొని,సమన్వయ పరచడం ద్వారా ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలిపారు. ఆయుర్వేదంలో పంచకర్మ,వనమూలికలు వాడతారని, యోగ ఆక్యుప్రెజర్ లో ఎలాంటి బాహ్య మందులు వాడరని,దేహంలోనే నిక్షిప్తమై ఉన్న ప్రాణ శక్తిని పునః శక్తివంతం చేసి,ఆరోగ్యం పొందే లాగా చేస్తారన్నారు.ఫిట్నెస్ మంత్ర ద్వారా పునః శక్తివంతం చేసేలాగా ఏర్పాటు చేసి భారత, ప్రపంచవ్యాప్తంగా కరోనా మరణాలను తగ్గించిన మహనీయుడు మన ప్రధాని అని కొనియాడారు. ఇకముందు ఎలాంటి ఉపద్రవాలు వచ్చినా ఫిట్నెస్ మంత్ర ప్రపంచమంతా ఉపయోగపడుతుందన్నారు.అందరూ ప్రతి రోజు ఫిట్నెస్ మంత్ర ఆచరించి అనారోగ్యం నుండి ఆరోగ్యం, ఆనందం,పూర్ణాయుష పొందవలసిందిగా కోరారు. హాస్పిటల్స్ సూపరెంట్ పి కృష్ణవేణి సభను ప్రారంభించి అందరికీ మోదీ హెల్త్ కేర్ స్టిక్స్ అందజేశారు.ఆస్పటల్ ఉద్యోగులు చికిత్స కొరకు వచ్చిన వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఫ్లో విజయవాడ చాప్టర్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఫ్లో విజయవాడ చాప్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం విజయవాడలోని ఓ హోటల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఫ్లో జాతీయ అధ్యక్షురాలు పూనమ్ శర్మ పాల్గొన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతిభ గల 15 మంది పేద విద్యార్థినులకు సైకిళ్లను బహుకరించారు. చేనేత వస్త్రాలను, కళాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో చేనేత ఉత్పత్తులతో ప్రదర్శనను ఏర్పాటు చేసారు. ఫ్లో సభ్యులు ప్రదర్శనను తిలకించి చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసారు. అనంతరం జాతీయ అధ్యక్షురాలు పూనమ్ శర్మ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రష్మీ సరిత, విజయవాడ చాప్టర్ అధ్యక్షురాలు అమిత కుమార్, మెంటార్ పద్మ రాజగోపాల్, గవర్నింగ్ బాడీ సభ్యురాలు ఉషారాణి మన్నే విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో పూనమ్ శర్మ మాట్లాడుతూ విభజన ఆంధ్రప్రదేశ్లో ఫ్లో చాప్టర్ లేదని, ఇక్కడ ఆవశ్యకతను గుర్తించి దేశంలో 21 వ చాప్టర్ ను విజయవాడలో ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, సంక్షేమం, భద్రతకు తీసుకుంటున్న చర్యలు, మహిళా సాధికారత లక్ష్యంగా తీసుకొస్తున్న పాలసీలు బాగున్నాయని అన్నారు. కేంద్రంలో ప్రధాని మోడీ, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు మహిళా సాధికారత కోసం విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. దేశంలో 42 శాతం మాత్రమే మహిళా పని శక్తి ఉందని, 2047 నాటికి వికసిత్ భారత్ కావాలంటే మహిళా పని శక్తి 70 శాతం ఉండాలన్నారు. ఫ్లో ద్వారా చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రష్మీ సరిత, విజయవాడ చాప్టర్ అధ్యక్షురాలు అమిత కుమార్ మాట్లాడుతూ విజయవాడ, వైజాగ్, గుంటూరు నగరాల నుంచి 132 మంది సభ్యులు విజయవాడ చాప్టర్ లో ఉన్నారని తెలిపారు. విజయవాడ చాప్టర్ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించేందుకు రూపకల్పన చేశామని, దశల వారీగా చేస్తామని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో రాపిడో కార్యకలాపాల విస్తరణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రముఖ రైడ్‌హైలింగ్ ప్లాట్‌ఫారమ్ అయిన రాపిడో, ఆంధ్రప్రదేశ్‌లో తన కార్యకలాపాలను మరింత విస్తరించడంలో భాగంగా, 14 కొత్త నగరాల్లో బైక్ టాక్సీ, ఆటో సేవలను ప్రారంభించింది. ఒంగోలు, విజయనగరం, ఏలూరు, మదన పల్లె, మచిలీపట్నం, చిత్తూరు, శ్రీకాకుళం, భీమవరం, గుడివాడ, నరసరావుపేట, నంద్యాల, తెనాలి, తాడేపల్లిగూడెం, తాడిపత్రి నగరాల్లో ఈ వ్యూహాత్మక విస్తరణతో, రాపిడో ఇప్పుడు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో యాప్ ఆధారిత మొబిలిటీ సేవలను అందిస్తున్నది. ఈ కీలకమైన మైలురాయి ద్వారా, రాపిడో ఆంధ్రప్రదేశ్‌లో సౌకర్యవంతమైన, సరసమైన, అందుబాటులో ఉండే ప్రథమ, తుది మైలు రవాణా కోసం వినియోగదారుల ఆదరణ పొందుతున్న ప్రముఖ ప్లాట్‌ఫారమ్‌గా తన స్థానాన్ని మరింత బలపరిచింది.ఇది దేశవ్యాప్తంగా 500 నగరాల్లో సేవలు విస్తరించాలని రాపిడో లక్ష్యంగా పెట్టుకున్న దిశలో ముందుగడ స్థానిక రవాణా వ్యవస్థలను రూపుమాపడంలో సంస్థ దృఢ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది.

మంచి ప్రభుత్వం పది కాలాల పాటు కొనసాగాలి : ఫరూఖ్ షిబ్లీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అరాచక పాలకులను గద్దె దించుతూ చంద్రబాబునాయుడు పాలన కోసం కూటమి ప్రభుత్వానికి అఖండ విజయాన్ని అందించిన ప్రజల విశ్వాసాన్ని చూరగొంటూ పాలనకు సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సేవా దృక్పథంతో బుధవారం విజయవాడకు చెందిన షేక్ ముంతాజ్ అనే వికలాంగు రాలు, పేదరికాన్ని అనుభవిస్తున్న యువతికి మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు జనాబ్ ఫారూఖ్ షిబ్లి వీల్ చైర్ ను అందిస్తూ రూ.5వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి షా బుఖారి బాబా దర్గా పీఠాధిపతి అల్తాఫ్ రజా, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జాకీర్, రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ అబ్దుల్ గఫూర్, మహిళా విభాగం రాష్ట్ర సభ్యురాలు అయేషా, యంహెచ్‌పీఎస్ విజయవాడ సభ్యురాలు అఫ్రోజ్, రఫియా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

భద్రత, సమయపాలన మౌలిక సదుపాయాల ఆధునీకరణపై దృష్టి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను పెంచటంతో పాటు భద్రత విషయాల్లో ఎటువంటి అశ్రద్ధ చూపకుండా నిత్యం అప్రమత్తంతో ఉండాలని అధికారులను,సిబ్బందిని దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ (ఏజీఎం) నీరజ్ అగర్వాల్ ఆదేశించారు.బుధవారం డివిజనల్ కాన్ఫరెన్స్ హాల్‌లో విజయవాడ డివిజన్ యొక్క సమగ్ర భద్రత, పనితీరు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమీక్షా సమావేశంలో డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) నరేంద్ర ఎ పాటిల్, అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇన్ఫ్రాస్ట్రక్చర్) పి.ఇ. ఎడ్విన్, అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ (ఆపరేషన్స్) శ్రీనివాసరావు కొండా,డివిజన్ సీనియర్ బ్రాంచ్ అధికారులు పాల్గొన్నారు.ముందుగా ఏడిఆర్ఎం శ్రీనివాసరావు కొండా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డివిజన్ పనితీరు యొక్క అవలోకనాన్ని ప్రదర్శించారు.గత ఆర్థిక సంవత్సరం కంటే భద్రత, సమయపాలన ,మౌలిక సదుపాయాల అమలులో విజయవాడ డివిజన్ సాధించిన విజయాలను ఏజీఎం సమీక్షించారు. కార్యాచరణ కొలమానాలలో స్థిరమైన మరియు ప్రశంసనీయ మైన పనితీరు కోసం అధికారులు సిబ్బందిని ఆయన ప్రశంసించారు.

తనైరా 30 శాతం వృద్ధిని నమోదు చేసింది

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : టాటా ఉత్పత్తి అయిన తనైరా ఆర్థిక సంవత్సరం 2025 లో 30 శాతం వృద్ధిని నమోదు చేసిందని తనైరా హెడ్ ఆఫ్ మార్కెటింగ్ ఐశ్వర్య ఓం ప్రకాశ్ తెలిపారు. బందరు రోడ్డు లోని షోరూమ్ నందు బుధవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొలి సారిగా తనైరా చీరలపై 40 శాతం తగ్గింపు ప్రకటిస్తున్నామని స్వచ్ఛమైన, సహజమైన వస్త్రాలతో తయారు చేయబడిన చీరలు, రెడీ టు వేర్ ఎంసెంబుల్స్, అస్టిచ్డ్ కుర్తా సెట్లు, పం డుగ లెహంగాలు వంటి విభాగాలలోని విస్తృత శ్రేణి ఉత్పత్తులపై 40 శాతం వరకు తగ్గింపులు అందిస్తున్నట్లు తెలిపారు. తమ వద్ద లభించే ప్రతి ఒక్కరం భారత దేశ గొప్ప వస్త్ర వారసత్వాన్ని నిర్ధారిస్తుందని మొదటిసారి అందిస్తున్న ఈ ఆఫర్ అవకాశాన్ని వస్త్ర ప్రేమికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.